జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల -పెద్దపల్లి
సోమవారం 29-12-2025 పేజీలు : 12

# బట్టీల్లో నలిగిపోతున్న బాల్యం

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, (ప్రజా జ్యోతి), డిసెంబర్ 28:

"బట్టీల్లో నలిగిపోతున్న బాల్యం - ఇటుక బట్టీల్లో నిబంధనలకు తిలోదకాలు" అన్న నినాదం నేడు పెద్దపల్లి జిల్లాలోని ఇటుక బట్టీల వాస్తవ పరిస్థితికి అద్దం పడుతోంది. వలస జీవనం, దారిద్ర్యం, ఉపాధి లేమి నేపథ్యంలో వందలాది కుటుంబాలు ఇటుక బట్టీల్లో బానిస జీవితం గడుపుతున్నాయి. ఇందులో అత్యంత దారుణమైన విషయం ఏమిటంటే.. చిన్నారుల బాల్యం ఇటుక మట్టిలో కలిసిపోతోంది.జిల్లాలోని అనేక ఇటుక బట్టీల్లో కార్మిక చట్టాలు, బాల కార్మిక నిషేధ చట్టం, కనీస వేతన చట్టాలు కాగితాలకే పరిమితమయ్యాయి. చిన్న వయసులోనే పిల్లలు ఇటుక మోసే పనులు చేయడం, మట్టిని తవ్వడం, ఎండలో గంటల తరబడి పనిచేయడం సాధారణ దృశ్యంగా మారింది. విద్యకు దూరమై, ఆటపాటలకు దూరమై, చిన్నారులు శ్రమకు బానిసలవుతున్నారు.ఇటుక బట్టీల యజమానులు ముందస్తు రుణాల పేరిట కార్మికులను కట్టిపడేస్తూ, సంవత్సరాల తరబడి అదే బట్టీలో పని చేయించే విధానం కొనసాగుతోంది. కనీస భద్రతా ఏర్పాట్లు లేకుండా, ఆరోగ్య సమస్యలు పట్టించుకోకుండా పని చేయించడం వల్ల మహిళలు, పిల్లలు తీవ్ర అనారోగ్యానికి గురవుతున్నారు. తాగునీరు, మరుగుదొడ్లు, నివాస వసతులు వంటి కనీస సదుపాయాలు కూడా చాలా చోట్ల లేవు.నిబంధనల ప్రకారం బాల కార్మికులను పనిలో పెట్టుకోవడం నేరమైనప్పటికీ, అధికారుల తనిఖీలు అరుదుగా మారాయి. తనిఖీలు జరిగినా కంటి తుడుపు చర్యలుగానే మిగిలిపోతున్నాయనే విమర్శలు వినిపిస్తున్నాయి.

మిగతా 9లో...




- ఇటుక బట్టీల్లో నిబంధనల ఉల్లంఘనలు
- కార్మికులపై కొనసాగుతున్న దోపిడి

## ఉపాధ్యాయ సమస్యలకు త్వరలోనే పరిష్కారం

- జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్



జగిత్యాల టౌన్,డిసెంబర్ 28,ప్రజాజ్యోతి: ఉపాధ్యాయ సమస్యలకు త్వరలోనే పరిష్కారం లభిస్తుందని జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు.2025 డిసెంబర్ 28 ఆదివారంరోజున టీచర్స్ భవన్ లో పి ఆర్ టి యు టి ఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోయిని పెల్లి ఆనందరావు యాల్ల అమర్నాథ్ రెడ్డి ఆధ్వర్యంలో పి ఆర్ టి యు టి ఎస్  2026 క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై వారు మాట్లాడుతూ ...

మిగతా 5లో...

## 45వ డివిజన్ అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించండి

సుడా చైర్మన్ కోమటిరెడ్డికి
యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ అజీమ్ వినతి



5

# శ్రీ భీమేశ్వర స్వామివారిని దర్శించుకున్న భూపాలపల్లి ఎమ్మెల్యే



**వేములవాడ డిసెంబర్, 28:ప్రజ జ్యోతి:** వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామివారిని భూపాలపల్లి శాసనసభ్యులు శ్రీ గండ్ర సత్యనారాయణ రావు గారు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రీతికరమైన కోడె మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ఆలయ మండపంలో ఆలయ అర్చకులు, వేద పండితులు వారికి వేద ఆశీర్వచనం అందజేశారు. ప్రోటోకాల్ ఏఈఓ జి. అశోక్ కుమార్ శేషవస్త్రం కప్పి లడ్డు ప్రసాదాన్ని ఎమ్మెల్యే గారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో వారి వెంట పర్యవేక్షకులు రాజేందర్, జూనియర్ అసిస్టెంట్ కుమార్, నరాల రాజు, ఆలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

## బిజెపి కుట్రలకు మహాత్మా గాంధీ విగ్రహం వద్ద నిరసన



**చొప్పదండి, డిసెంబర్ 28 ( ప్రజా జ్యోతి):** జాతీయ ఉపాధి హామీ చట్టం పథకంలో మహాత్మా గాంధీ పేరును తొలగించి కొత్త పథకాన్ని తెస్తూ బీజేపీ చేస్తున్న కుట్రలను నిరసిస్తూ చొప్పదండి పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆదివారం నిరసన వ్యక్తం చేసింది. ఆవిర్భావ దినోత్సవం రోజున ఏఐసీసీ/టీపీసీసీ పిలుపు మేరకు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నిజానపురం చందు ఆధ్వర్యంలో మండల కేంద్రం లోని మహాత్మ గాంధీ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. బీజేపీ చేస్తున్న కుట్రలను దేశ ప్రజలకు తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్,జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు పురం రాజేశం,మండల నాయకులు, నూతన సర్పంచులు, ఉప సర్పంచ్ లు, మార్కెట్ డైరెక్టర్ లు, గ్రామ శాఖ అధ్యక్షులు, మహిళా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భవ దినోత్సవ వేడుకలు



**ముత్తారం డిసెంబర్ ,28 (ప్రజాజ్యోతి):** కాంగ్రెస్ పార్టీ జాతీయ ఆవిర్భవ దినోత్సవం సందర్భంగా ముత్తారం మండల కేంద్రంలో కిసాన్ సెల్ అధ్యక్షుడు గాదం శ్రీనివాస్ చేతుల మీదుగా జెండా ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ బోల్నేని బుచ్చం రావు, ముత్తారం గ్రామ వార్డ్ మెంబర్లు కుక్కల చంద్రమౌళి, మేదరి శేఖర్, మాజీ సర్పంచులు తూటి రజిత-రఫీ, తాటిపాముల వకులరాణి-శంకర్, రాపెల్లి రామన్న, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కోల విజయ్, డాక్టర్ కేవీ చారి, గుడి కొండల్ రెడ్డి,బాలసాని రాజు, అనుము గోపి, నూనేటి కృష్ణ కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# మానవత్వం చాటిన ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్

### ప్రమాద బాధిత మహిళను ఆసుపత్రికి చేర్చి ప్రశంసలు



**పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), డిసెంబర్ 28 :** విధుల్లో భాగంగా ట్రాఫిక్ నియంత్రణ నిర్వహిస్తూనే మానవత్వాన్ని చాటుతూ ప్రాణరక్షణలో ముందుండిన ఘటన గోదావరిఖనిలో చోటుచేసుకుంది. రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి జోన్, గోదావరిఖని మున్సిపల్ టీ జంక్షన్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మోటార్‌సైకిల్‌పై ప్రయాణిస్తున్న దంపతులు తీవ్రంగా గాయపడ్డారు. సంఘటన సమయంలో అక్కడే ఉన్న రామగుండం ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ బి. రాజేశ్వరరావు వెంటనే స్పందించి గాయపడిన వారిని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న మహిళకు తక్షణ వైద్య సహాయం అందేలా ఏర్పాట్లు చేశారు. అలాగే ప్రమాదానికి కారణమైన కారును స్వాధీనం చేసుకొని, డ్రైవర్‌ను గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌కు అప్పగించారు. ట్రాఫిక్ నియంత్రణను సమర్థవంతంగా నిర్వహిస్తూ, మానవీయ స్పందన చూపిన ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ చర్యలను స్థానికులు అభినందించారు. ఈ ఘటనతో ట్రాఫిక్ పోలీసులు కేవలం వాహన నియంత్రణకే కాకుండా ప్రజల భద్రత, ప్రాణరక్షణలోనూ ముందుంటారనే నమ్మకం మరింత బలపడిందని వారు తెలిపారు.

## బియ్యం వితరణ

**కోనరావుపేట: డిసెంబర్.28(ప్రజా జ్యోతి):**





కొనరావుపేట మండలం పల్లిమక్త గ్రామానికి చెందిన ఎత్తిన ఐక్కయ్య ఇటీవలే మృతి చెందగా ఇట్టి విషయాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కు తెలుపగా వెంటనే స్పందించి వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలుపుతూ 50 కిలోల బియ్యం కాంగ్రెస్ పార్టీ నాయకుల ద్వారా అందజేశారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ ప్రభాకర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ప్రభాకర్ శంకర్ రాజిరెడ్డి బాలయ్య దేవరాజు గంగరాజు ఆనంద రెడ్డి శ్రీనివాసరెడ్డి మల్లేశం సాయిలు పరశు రాములు ఆనందం అర్జున్ దేవరాజు మల్ల రెడ్డి రవి తదితరులు పాల్గొన్నారు.

## పిచ్చి మొక్కల కబ్జా నుంచి విముక్తి

### వల్లభాపూర్ స్మశాన వాటికకు నూతన రూపు

**వీణవంక, డిసెంబర్ 28, ( ప్రజాజ్యోతి ):** వీణవంక మండలం వల్లభాపూర్ గ్రామంలోని స్మశాన వాటిక పిచ్చి మొక్కలు, అడవిచెట్లతో నిండి అసౌకర్యంగా మారిన పరిస్థితిని గమనించిన తెరాస నేత కామిడి శ్రీనివాస్ రెడ్డి వెంటనే స్పందించారు. స్వయంగా చొరవ తీసుకుని స్మశాన వాటికలో ఉన్న పిచ్చి మొక్కలను పూర్తిగా తొలగింపజేసి పరిశుభ్రత కార్యక్రమం నిర్వహించారు. గ్రామ ప్రజల భావోద్వేగాలకు గౌరవం ఇస్తూ, చివరి సంస్కారాలకు ఇబ్బంది లేకుండా ఈ కార్యక్రమం చేపట్టినందుకు గ్రామస్థులు కామిడి శ్రీనివాస్ రెడ్డిని అభినందించారు. ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ సేవా కార్యక్రమాల్లో ముందుండే ఆయన చర్య ప్రశంసనీయమని గ్రామస్తులు తెలిపారు.



## కాంగ్రెస్ నాయకుల నిరసన రోడ్డుపై బైఠాయింపు



**వేములవాడ డిసెంబర్, 28: ప్రజాజ్యోతి:** మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం నుండి మహాత్మా గాంధీ పేరును తొలగించడాన్ని నిరసిస్తూ రాజన్న సిరిసిల్లజిల్లా వేములవాడ నియోజకవర్గం రుద్రంగి కాంగ్రెస్ పార్టీ నాయకులు రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జాతిపిత మహాత్మాగాంధీ పేరును తొలగించిన బిజెపి పార్టీ డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం దేశ అభివృద్ధి పై దృష్టి పెట్టకుండా స్వాతంత్ర్య సమరయోధుల పేర్లను తొలగించడం ఏంటని ప్రశ్నించారు. పేద ప్రజలకు 100 రోజులు ఉపాధి కలిపించాలనే ఉద్దేశంతో 2004 లో కాంగ్రెస్ ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ ఉపాధిహామీ పథకాన్ని ప్రవేశ పెట్టి పేద ప్రజలకు ఉపాధి కలిపించిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలోనే దేశం అభివృద్ధి చెందిందని బిజెపి పార్టీ పేర్లను మారుస్తూ దేశ అభివృద్ధి ని గాలికి వదిలేసిందని అన్నారు. ఉపాధి హామీ పథకం నుండి మహాత్మా గాంధీ పేరును తొలగించవద్దని అన్నారు. తొలగిస్తే బిజెపి పార్టీకి ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.

## కాంగ్రెస్ పార్టీ 141 వ ఆవిర్భావ దినోత్సవ జెండా ఆవిష్కరణ



**ఎల్లారెడ్డిపేట డిసెంబర్ 28 (ప్రజాజ్యోతి):** ఎల్లారెడ్డిపేట మండలం కేంద్రం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం రోజు భారతీయ జాతీయ కాంగ్రెస్ పార్టీ 141 వ ఆవిర్భావ దినోత్సవాన్ని కాంగ్రెస్ కార్యకర్తలు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సద్ది లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు .భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ పేద, బడుగు ,బలహీన వర్గాల పార్టీగా పేరొందని స్వర్గీయ జవహర్లాల్ నెహ్రూ, ఇందిరా గాంధీ ,రాజీవ్ గాంధీ, మహాత్మా గాంధీ ప్రజలకు అనేక రకమైన సేవలు అందించాలని ఇందిరాగాంధీ కూడు ,గుడ్డ, గూడు అనే నినాదంతో అనేక కార్యక్రమాలను పథకాలను పేద ప్రజలకు అందించారని కాంగ్రెస్ పార్టీ ఉపాధి హామీ చట్టము, నెలకు ప్రతి మనిషికి ఆరు కిలోల బియ్యాన్ని బ్యాంకులు జాతీయకరణ, రహదారి విస్తరణ వంటి ఎన్నో కార్యక్రమాలు నిర్వహించారని ఈ సందర్భంగా వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి వంగ గిరిధర్ రెడ్డి, గుర్రపు రాములు, బండారు బాల్రెడ్డి, నరసింహారెడ్డి ,మల్లారెడ్డి , వివిధ గ్రామాల కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# టీఆర్ఎస్ కు భారీ షాక్



వేములవాడ డిసెంబర్, 28: ప్రజాజ్యోతి: భారతీయ జనతా పార్టీ వేములవాడ రూరల్ మండలాధ్యక్షులు బూరుగుపల్లి పరమేష్ గారి ఆధ్వర్యంలో చెక్కపల్లి టీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు సర్పంచ్ గా పోటీ చేసిన గీస ఎల్లయ్య యాదవ్ టీఆర్ఎస్ పార్టీ విడిచి బీజేపి పార్టీలో జాయిన్ అయ్యారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపి జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి రూరల్ మండలం ఇన్చార్జులు బంద మల్లేశం గోపు బాలరాజు హాజరై ఎల్లయ్యకు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో ఎదురుగట్ల సర్పంచ్ కటారి సంధ్య తిరుపతి అచ్చన్నపేట ఉపసర్పంచ్ దానే తిరుపతి చెక్కపల్లి ప్రధాన కార్యదర్శి తోట శేఖర్ వనపర్తి పరశురాం ఉపాధ్యక్షు లింగంపల్లి కుంటయ్య చెక్కపల్లి గ్రామ బూత్ అధ్యక్షులు చొప్పరి కరుణాకర్ కొండవీణ ప్రశాంత్ సీనియర్ నాయకులు మల్యాల రాజు గౌడ్ అడ్డిక సంతోష్ రెడ్డి సంటి మహేష్ మోగులోజి సత్యం అన్నం నరసయ్య రేగుల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# కొనసాగుతున్న తృతీయ సోపాన్ టెస్టింగ్ క్యాంపు

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 28 (ప్రజా జ్యోతి): భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ పెద్దపల్లి జిల్లా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తృతీయ సోపాన్ టెస్టింగ్ క్యాంపు రెండవ రోజు కొనసాగింది. పట్టణంలోని శ్రీ సరస్వతి శిశుమందిర్ పాఠశాలలో 27 నుంచి 29 వరకు ఈ శిక్షణా కార్యక్రమం



నిర్వహిస్తున్నారు.ఈ క్యాంపులో ప్రవేశ్, ప్రథమ, ద్వితీయ, తృతీయ సోపాన్‌లకు సంబంధించిన పరీక్షలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. రెండవ రోజు కార్యక్రమానికి రామగుండం గాయత్రి విద్యా సంస్థల చైర్మన్ యెల్లంకి శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై స్కౌట్ జెండాను ఆవిష్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా సెక్రటరీ ఎస్. జ్యోతి, ఎగ్జామ్స్ లీడర్ ఆఫ్ కోర్స్ ప్రమోదిని, అమర జ్యోతి పాల్గొన్నారు. అలాగే శ్రీ రామ విద్యానికేతన్, జెడ్పీహెచ్ఎస్ గర్ల్స్ హైస్కూల్, విశ్వభారతి స్కూల్, గాయత్రి హైస్కూల్ పెద్దపల్లి, కేజీబీవీ రామగిరి, ముత్తారం, పాలకుర్తి, సుల్తానాబాద్, కాకతీయ స్కూల్ మంథని నుంచి 76 మంది గైడ్స్, 11 మంది గైడ్ కెప్టెన్లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో శిశుమందిర్ హెచ్ఎం శ్రీధర్ రాజు, రఘుసింగ్ తదితరులు పాల్గొని క్యాంపు నిర్వహణకు సహకరించారు.

# వెయ్యి రూపాయల నగదు తో పాటు బియ్యం వితరణ

కోనరావుపేట: డిసెంబర్.28(ప్రజాజ్యోతి): మండలంలోని పల్లిమక్త గ్రామంలో గత పది రోజుల క్రితం ఎత్తిని బక్కయ్య మరణించగా గ్రామపంచాయతీ నూతన పాలకవర్గం స్పందించి సర్పంచ్ జిన్నా అనూష అనిల్ కుమార్ ఉపసర్పంచ్ వాసంపెల్లి శ్రీనివాస్ వార్డు సభ్యులు వారి కుటుంబానికి సానుభూతి తెలుపుతూ వేయి



రూపాయల నగదుతో పాటు 25 కిలోల బియ్యం అందజేశారు ఇందులో వార్డు సభ్యులు బాలరాజు నరేష్ ఆనందం అర్జున్ శివ గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఎంఎన్ఆర్ఈజీఎస్ పేరు మార్పు నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలి

**-మంత్రి డా. జీ. వివేక్ వెంకటస్వామి డిమాండ్**




పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), డిసెంబర్ 28: మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎంఎన్ఆర్ఈజీఎస్) పేరును మార్చే కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని తెలంగాణ కార్మిక, ఉపాధి మరియు గనుల శాఖ మంత్రి డా. జీ. వివేక్ వెంకటస్వామి డిమాండ్ చేశారు.కాంగ్రెస్ పార్టీ 141వ ఆవిర్భావ దినోత్సవ వేడుకల అనంతరం గాంధీభవన్‌లో నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో ఆయన మాట్లాడారు. బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం మహాత్మా గాంధీ పేరుపై ద్వేషభావంతో వ్యవహరిస్తోందని, ముఖ్యంగా బలహీన వర్గాలకు మేలు చేసే సంక్షేమ పథకాల పట్ల అసహనం చూపుతోందని తీవ్ర విమర్శలు చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎంఎన్ఆర్ఈజీఎస్ పథకం ద్వారా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాల ప్రజలకు ఉపాధి భరోసా లభిస్తోందని గుర్తు చేశారు. ఈ పథకం పేరును మార్చే ప్రయత్నాన్ని కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తోందని స్పష్టం చేశారు.పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు కేంద్ర ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా జనవరి 5వ తేదీ నుంచి రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు నిర్వహించనున్నట్లు మంత్రి ప్రకటించారు.కొత్త బిల్లుతో పథక వ్యయంలో సుమారు 40 శాతం భారాన్ని రాష్ట్రాలపై మోపడం అన్యాయమని పేర్కొన్నారు. అలాగే రాష్ట్రాలకు రావాల్సిన పన్నుల బకాయిలను సకాలంలో విడుదల చేయడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమవుతోందని విమర్శించారు. ఈ విధానాల వల్ల రాష్ట్రాలు తీవ్రమైన ఆర్థిక ఒత్తిడిని ఎదుర్కొంటున్నాయని తెలిపారు.అదేవిధంగా ఎఫ్ఆర్‌బీఎం పరిమితుల పేరుతో రాష్ట్రాల అప్పులపై ఆంక్షలు విధించి ఆర్థిక స్వేచ్ఛను కట్టడి చేస్తున్నారని ఆరోపించారు. ఈ పరిస్థితుల్లో ఎంఎన్ఆర్ఈజీఎస్ లబ్ధిదారులకు పథక ప్రయోజనాలు కొనసాగించడం కష్టతరమవుతుందని మంత్రి హెచ్చరించారు.

# గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో మ్యారేజ్ సర్టిఫికెట్ పంపిణీ

కోనరావుపేట:డిసెంబర్.28(ప్రజా జ్యోతి): కొనరావుపేట మండలం ధర్మారం గ్రామపంచాయతీ కార్యాలయం లో సర్పంచ్ గా బాధ్యతలు చేపట్టిన మొదటిసారి సర్పంచ్ మిర్యాల్కర్ బాలాజీ వివాహ ధ్రువీకరణ పత్రం (మ్యారేజ్ సర్టిఫికెట్)శనివారం పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో ఇటీవల వివాహం చేసుకున్న బొంగు నాగరాజు రేణుక దంపతులకు అధికారికంగా మ్యారేజ్ సర్టిఫికెట్ అందజేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ,



మ్యారేజ్ సర్టిఫికెట్ అనేది ప్రభుత్వపరంగా అత్యంత ముఖ్యమైన పత్రం అని, భవిష్యత్‌లో బ్యాంకు రుణాలు, ప్రభుత్వ పథకాలు, పిల్లల జనన ధ్రువీకరణ వంటి అనేక అవసరాలకు ఇది ఉపయోగ పడుతుందని తెలిపారు. ప్రతి దంపతులు తప్పనిసరిగా మ్యారేజ్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని సూచించారు. ఇందులో గ్రామ కార్యదర్శి శ్రీకాంత్ ఉన్నారు.

# సిఐటియూ అఖిలభారత 18వ మహాసభలను జయప్రదం చేయండి

**సి ఐ టి యూ జిల్లా కార్యదర్శి గీట్ల ముకుంద రెడ్డి**

కరీంనగర్ టౌన్, డిసెంబర్ 29 (ప్రజాజ్యోతి): డిసెంబర్ 31 నుండి జనవరి 4 వరకు జరిగే విశాఖపట్నంలో జరిగే అఖిలభారత 18వ మహాసభలను జయప్రదం చేయాలని సి ఐ టి యూ జిల్లా కార్యదర్శి గీట్ల ముకుంద రెడ్డి కోరారు. సిఐటియు కరీంనగర్ జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశం ముకుందలాల్ మిశ్రా భవన్ లో యు శ్రీనివాస్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి గీట్ల ముకుంద రెడ్డి మాట్లాడుతూ ఈ మహాసభలకు సిఐటియు జాతీయ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కా. డాక్టర్ హేమలత, కా. తపన్‌సేన్ పాల్గొంటారని అన్నారు. మహాసభలలో కార్మిక వర్గానికి తీవ్రంగా నష్టపరిచే నాలుగు లేబర్ కోడులు రద్దు చేయాలని జరిగే పోరాటాలు, ఫిబ్రవరిలో జరగబోయే దేశవ్యాప్త సమ్మె పై ప్రతినిధులకు కర్తవ్యాన్ని దేశం మహాసభ చేయనున్నది అన్నారు. ప్రస్తుత సామాజిక, ఆర్థిక, రాజకీయ పరిస్థితులు, జాతీయ, అంతర్జాతీయ స్థితి దేశంలోని కార్మిక కర్షక వర్గాలపై పడుతున్న ప్రభావాలను చర్చించనున్నామని అన్నారు. కార్మిక




వర్గాన్ని ఆధునిక బానిసలుగా మార్చే శ్రమశక్తి నీతి, సామాన్య మధ్యతరగతి ప్రజలకు పెనుభారం కానున్న విద్యుత్ సవరణ చట్టం 2025, రాష్ట్రాలపై ఆర్థిక భారం మోపుతూ ఉపాధి గ్యారెంటీ లేని వి.బి జి రాం జీ చట్టం రద్దు కై కార్మిక వర్గం రైతులు, కూలీలతో కలిసి పోరాడాలన్నారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎడ్ల రమేష్ జిల్లా సహాయ కార్యదర్శి కొప్పుల శంకర్ ఎం మహేందర్ పాల్గొన్నారు.

# శ్రీ నగర్ కాలనీ లో నూతన బతుకమ్మ తెప్పనిర్మాణం

వేములవాడ డిసెంబర్, 28:ప్రజాజ్యోతి: ఆదివారం రోజున మున్సిపల్ కమీషనర్ అన్వేష్ తో శ్రీనగర్ కాలనీ వాసులు నూతనముగా బతుకమ్మ తెప్ప నిర్మాణం చేయాలికోరారు, వేములవాడగల ములవాగులో బతుకమ్మ తెప్ప మాకు దాదాపు రెండుకిలోమీటర్లు దూరం లో ఉన్నది.మా శ్రీనగర్ కాలని బతుకమ్మ పండుగరోజు మా ఏరియా ప్రజలు అందరికి ఇబ్బందిగా ఉన్నది అని విజ్ఞప్తి చేయగా, మునిసిపల్ కమీషనర్ ఇరిగేషన్ అధికారులతో మాట్లాడి, ఏర్పాటు చేయమని అన్నారు.సంబంధించిఅధికారులుసానుకూలంగాస్పందించారు.ఇట్టి



కార్యక్రమం లోకాలనీ నాయకులు పెరుక.శ్రీనివాస్, పెరుక. రవి, దాదె. రాజిరెడ్డి,పెరుక. దేవయ్య, మాధవచారి,తదితరులు పాల్గొన్నారు.

# వట్టెంల గ్రామంలో కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు..

వేములవాడ రూరల్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జెండాను వేములవాడ రూరల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వాకులభరణం శ్రీనివాస్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏఎంసీ చైర్మన్ రొండి రాజు హాజరయ్యారు. అలాగే వట్టెంల నూతన సర్పంచ్ రంగు వెంకటేశం, పాజులునగర్ గ్రామ సర్పంచ్ గడ్డం లికిత శేఖర్, నమిలి గుండుపల్లి సర్పంచ్ సతీష్ రెడ్డి, వెంకటంపల్లి సర్పంచ్ ఆవు నూరి లక్ష్మి నరసయ్య, బాలరాజ్‌పల్లి సర్పంచ్ ప్రేమలత నర్సయ్య, చెక్కపల్లి సర్పంచ్ అడ్డిక లక్ష్మి శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గ్రామీణ ఉపాధి హామీ పథకం నుంచి గాంధీ పేరు తొలగించడం బీజేపీ ప్రభుత్వ సిగ్గుమాలిన చర్య అని తీవ్రంగా విమర్శించారు. యూపీఏ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసే దిశగా బీజేపీ ప్రభుత్వం వ్యవహరిస్తోందని ఆరోపించారు. గాంధీ పేరును తొలగించిన నిర్ణయాన్ని ప్రజలందరూ ఖండించాలని పిలుపునిచ్చారు. ఈ నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోకపోతే తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసనలు చేపడతామని హెచ్చరించారు. అదేవిధంగా వేములవాడ నియోజకవర్గంలో గౌరవనీయులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చేపడుతున్న



అభివృద్ధి కార్యక్రమాలను గుర్తించి వేములవాడ రూరల్ మండలంలో కాంగ్రెస్ పార్టీకి అధిక సంఖ్యలో సర్పంచులను గెలిపించినందుకు ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో. మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు బత్తిని ఎల్లయ్య, బండ శ్రీనివాసు, సోహినేని కరుణాకర్, బొడ్డు రాములు, నాగుల మల్లయ్య, ఏఎంసీ డైరెక్టర్లు పాలకుర్తి పరశు రాములు, వనపర్తి పరశురాములు, ఉప సర్పంచులు పాలకుర్తి శంకరయ్య, మల్లేశం, వినోద్, గ్రామ శాఖ అధ్యక్షులు గుడిసె శంకరయ్య, నారెడ్డి సత్యనారాయణ రెడ్డి, రాధాకృష్ణ, వివిధ గ్రామాల అవార్డు సభ్యులు, ఓబీసీ మండల అధ్యక్షులు మల్లేశం, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రోమల ప్రవీణ్తో పాటు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఘనంగా కాంగ్రెస్ 141వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 28 (ప్రజా జ్యోతి):** కాంగ్రెస్ పార్టీ 141వ ఆవిర్భావ దినోత్సవాన్ని పెద్దపల్లిలో ఘనంగా నిర్వహించారు. పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు ఆదేశాల మేరకు పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యాలయ ఆవరణలో ఆదివారం పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు బూషనవేణ సురేష్ గౌడ్ ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా పార్టీ జెండాను ఆవిష్కరించి మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సురేష్ గౌడ్, మైనారిటీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మస్రత్ మాట్లాడుతూ.. దేశ స్వాతంత్ర్యం కోసం అనేక మంది కాంగ్రెస్ నాయకులు ప్రాణాలు అర్పించారని గుర్తు చేశారు. దేశంలో పేదల సంక్షేమానికి అనేక కార్యక్రమాలు అమలు చేసి అండగా నిలిచింది కాంగ్రెస్ పార్టీయేనని తెలిపారు. రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు లభించిన ప్రజాదరణను కొనసాగిస్తూ, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని వారు కార్యకర్తలను కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ కాంగ్రెస్



అధ్యక్షుడు బొంకూరి అవినాష్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు మిట్టపల్లి వెంకటేష్, నాయకులు భూతగడ్డ సంపత్, నెత్తెట్ల కుమార్ యాదవ్, తాడూరు శ్రీమాన్, పట్టణ ప్రధాన కార్యదర్శి దొడ్డుపల్లి జగదీష్, బండారి సునీల్ గౌడ్, బొడ్డుపల్లి శ్రీనివాస్, నాంసాని శ్రీనివాస్, తిరుమలెష్, భూపేంద్ర ఫణి, గంగుల రాకేష్, వెంకటేష్, రవి, అమిరిశెట్టి సతీష్, నదీమ్, మసూద్, హకీం, మేడగొని శ్రీనివాస్ గౌడ్, సంతోష్, దేవరకొండ రాజు తదితరులు పాల్గొన్నారు.

# జమ్మికుంటలో ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**జమ్మికుంట డిసెంబర్ 28 (ప్రజాజ్యోతి) :** జమ్మికుంట పట్టణంలోని అంబేద్కర్ చౌక్ వద్ద అఖిల భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ 141వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను కాంగ్రెస్ పార్టీ బ్లాక్ అధ్యక్షులు మొలుగూరి సదయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించి ఎగరవేశారు. అనంతరం రాజ్యాంగ పీఠికను కార్యకర్తలు సామూహికంగా చదివి దేశ ప్రజాస్వామ్య విలువలను మరొక్కసారి గుర్తు చేసుకున్నారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మొలుగూరి సదయ్య మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో ఎందరో మహానుభావులు ప్రాణాలను సైతం లెక్క చేయకుండా దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడారని గుర్తు చేశారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల ఫలితంగానే నేడు ప్రజాస్వామ్యం, రాజ్యాంగ హక్కులు అమలులో ఉన్నాయని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ దేశ ఐక్యత, సామాజిక న్యాయం, ప్రజాస్వామ్య పరిరక్షణకు ఎల్లప్పుడూ కట్టుబడి ఉందని పేర్కొన్నారు. ప్రతి కార్యకర్త పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో జమ్మికుంట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుంకరి రమేష్, వ్యవసాయ మార్కెట్ వైస్ చెర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు పొనగంటి మల్లయ్య, దేశిని కోటి, జమ్మికుంట మండల, పట్టణ మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట స్వప, పుదరి రేణుక, యూత్ కాంగ్రెస్ కరీంనగర్ జిల్లా కార్యదర్శి మొహమ్మద్ సజ్జద్, కాంగ్రెస్ ఫిషరీష్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పింగిలి రాకేష్ ముదిరాజ్, యూత్ కాంగ్రెస్ తదితరులు పాల్గొన్నారు.

# గాంధీ చిత్రపటాలతో నిరసన



**కరీంనగర్ టౌన్, డిసెంబర్ 29( ప్రజాజ్యోతి):** జాతీయ ఉపాధి హామీ పథకానికి గాంధీ పేరు తొలగించడం పై సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి కరీంనగర్ రూరల్ మండలం దుబ్బపల్లెలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ మోతె ప్రశాంత్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన నిరసన కార్యక్రమాన్ని ఉద్దేశించి సుడా చైర్మన్ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామ స్వరాజ్యం కోసం పరితపించిన మహాత్మా గాంధీ పేరుతో ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు ఉపాధి కల్పించాలన్న ఉద్దేశంతో ఈ పథకాన్ని తీసుకొచ్చిందని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం దాన్ని నిర్వీర్యం చేయడానికి కుట్ర పన్నిందని ఆ పథకానికి మహాత్మా గాంధీ పేరు తొలగిస్తూ పార్లమెంటులో బిల్లు ప్రవేశపెట్టడం సిగ్గుచేటని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో చర్లభుత్కూర్ సర్పంచ్ కూర నరేష్ రెడ్డి, చామనపల్లి సర్పంచ్ బోగోని ఐలయ్య, ఫకీర్ పేట్ సర్పంచ్ బొద్దుల విజయలక్ష్మి లక్ష్మణ్, ఉపసర్పంచులు అలువాల శ్రీకాంత్, బరిమద్దుల మధు, నాయకులు జగ్గాని కనుకయ్య, బుర్ర గంగయ్య, దీకొండ గంగయ్య, గాదె శ్రీకాంత్ రెడ్డి, వార్డు సభ్యులు ప్రేమలత, విజయలక్ష్మి, ప్రశాంత్, అనిత గ్రామ పెద్దలు మహిళలు పాల్గొన్నారు.

# ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం

**కరీంనగర్ టౌన్ డిసెంబర్ 28 (ప్రజా జ్యోతి ):** కాంగ్రెస్ పార్టీ 141వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మూల



కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో తీగలగుట్టపల్లి చౌరస్తా వద్ద కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించడం జరిగింది ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అర్బన్ డిసిసి అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్ రావడం జరిగింది మరియు తీగలగుట్టపల్లి కాంగ్రెస్ ముఖ్య నాయకులు కాసెట్టి శ్రీనివాస్ ఆకార భాస్కర్ రెడ్డి కూడా దామోదర్ జంగాపల్లి మల్లయ్య బొడ్డు శ్రీనివాస్ కూడలి అశోక్ నరేష్ వినయ్ నగేష్ బాణావతి రాము బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ ఓ సి చెక్కును అందజేసిన ఎమ్మెల్యే

**పెద్దపల్లిజిల్లాప్రతినిధి, డిసెంబర్ 28 (ప్రజా జ్యోతి):** పెద్దపల్లి మండలం హనుమంతునిపేట గ్రామానికి చెందిన తీగల స్వరూప అనారోగ్యంతో హైదరాబాద్‌లోని నిమ్స్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న సందర్భంలో, వారి వైద్య ఖర్చుల కోసం ముఖ్యమంత్రి సహాయక నిధి నుండి 75,000/- రూపాయల విలువ గల ఎల్ ఓ సి చెక్కును పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు తమ క్యాంపు కార్యాలయంలో స్వరూప కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా హనుమంతునిపేట గ్రామ సర్పంచ్ శ్రీనివాస్, గన్నమనేని తిరుపతి రావు, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొని ఎమ్మెల్యే యొక్క సహాయ చర్యలను అభినందించారు. ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ, ప్రజల అవసరాలను గౌరవిస్తూ సకాలంలో మద్దతు అందించడం తన బాధ్యత అని తెలిపారు.



## మాదిగ జాగృతి జిల్లా కమిటీ ఎన్నిక



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 28 (ప్రజా జ్యోతి):**
పెద్దపల్లి జిల్లా మాదిగ జాగృతి సంఘం జిల్లా కమిటీ ఎన్నికలను ఆదివారం నిర్వహించారు. ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి శ్రీకాంత్ మహారాజ్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించి, జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షుడిగా ఎదుళ్ల శంకరయ్యను, ఉపాధ్యక్షుడిగా అవునూరి సతీష్‌ను, ప్రధాన కార్యదర్శిగా మాతంగి రేవంత్‌ను ఎన్నిక చేశారు.అలాగే కార్యదర్శులుగా బూడిద మహేందర్, జైకర్ బాబును, కోశాధికారిగా రమాకాంత్‌ను నియమించారు. కమిటీ సభ్యులుగా కాదశి రమేష్, కుక్క అవినాష్, ఆషాడం ముకేశ్, ఆషాడం విక్రమ్, సతీష్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ, గతంలో మాదిగ జాగృతి చేపట్టిన సాంస్కృతిక ఉద్యమాన్ని పూర్వ వైభవంతో కొనసాగించేందుకు గ్రామ స్థాయిలో ఉద్యమాన్ని మరింత బలోపేతం చేస్తామని తెలిపారు. మాదిగ జాగృతి సంఘాన్ని గ్రామ గ్రామానికి విస్తరించి బలమైన ప్రజా ఉద్యమంగా తీర్చిదిద్దాల్సిన అవసరాన్ని గుర్తు చేశారు. ఇందుకోసం ఉద్యోగులు, విద్యావంతులు, యువత, నాయకులు అందరూ కలిసి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. అందరినీ సమన్వయం చేసుకుంటూ సమిష్టిగా పనిచేస్తామని వారు పేర్కొన్నారు.

## మోదీ, బండి సంజయ్ చిత్రపటానికి పాలాభిషేకం

### 6.5 కోట్ల తో మినీ స్టేడియం మంజూరు



**జమ్మికుంట, డిసెంబర్28 ( ప్రజాజ్యోతి ):**
జమ్మికుంట పట్టణంలో ప్రధాని మోదీ, కేంద్ర మంత్రి బండి సంజయ్ చిత్రపటాలకు బీజేపీ నాయకులు పాలాభిషేకం నిర్వహించారు. జమ్మికుంట పట్టణంలో మినీ స్టేడియం ఏర్పాటు కోసం కేంద్రం ప్రభుత్వం నుండి 6 కోట్ల 50 లక్షల నిధుల మంజూరుకు బండి సంజయ్ కృషి చేశారని బిజెపి పట్టణ అధ్యక్షుడు కొలకాని రాజు అన్నారు. రాజు, ఆకుల రాజేందర్ మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల యువత, విద్యార్థుల శారీరక, మానసిక ఉల్లాసాన్ని కలిగించే క్రీడలకు అవకాశం కల్పించారని అన్నారు. 400 మీటర్ల సింథటిక్ అథ్లెటిక్స్ ట్రాక్ కి మంజూరు కి తోడ్పడినట్లు తెలిపారు. ఈ ప్రాజెక్టును "ఖేలో ఇండియా పథకం" కింద చేపట్టనున్నారు. ఇందుకోసం కేంద్రం తన వంతుగా 6.50 కోట్లు మంజూరుకు పాలనాపరమైన అనుమతినిచ్చిందని అన్నారు. ఈ మేరకు యువజన అభివృద్ధి, పర్యాటకం సంస్కృతి క్రీడల శాఖ అండర్ సెక్రటరీ చంచల్ రాష్ట్ర ప్రభుత్వానికి అధికారికంగా పాలనాపరమైన అనుమతినిస్తూ లేఖ రాశారని తెలిపారు. ఈకార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్, కైలాసకోటి గణేష్, దొంతుల రాజ్ కుమార్, రాజేష్ ఠాకూర్, పల్లపు రవి, బచ్చు శివ, అబ్బిడి తిరుపతి రెడ్డి, బుజునూరు ఉప సర్పంచ్, రాకేష్ ఠాకూర్, ఏమనగండ్ల రామస్వామి, మోదం రాజు, రాము, తూడి రవిచందర్, మ్యాదరి శంకర్, పొనగంటి రవి, ఉడుగుల మహేందర్, ఆకుల తిరుపతి, పోచయ్య, సిరియాల విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ సమస్యలకు త్వరలోనే పరిష్కారం

### -జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్



**జగిత్యాల టౌన్,డిసెంబర్ 28,ప్రజాజ్యోతి:**
ఉపాధ్యాయ సమస్యలకు త్వరలోనే పరిష్కారం లభిస్తుందని జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు.2025 డిసెంబర్ 28 ఆదివారంరోజున టీచర్స్ భవన్ లో పి ఆర్ టి యు టి ఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోయిని పెల్లి ఆనందరావు యాల్ల అమర్నాథ్ రెడ్డి ఆధ్వర్యంలో పి ఆర్ టి యు టి ఎస్ 2026 క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యాశాఖ మంత్రి కూడా వారే కాబట్టి ముఖ్యమంత్రి వారి విద్యాభ్యాసం ప్రభుత్వ పాఠశాలలోనే జరిగింది కాబట్టి ప్రభుత్వ పాఠశాల స్థితిగతులు ఉపాధ్యాయుల సమస్యలు వారికి అవగాహన ఉందని అదేవిధంగా ఉపాధ్యాయుల సమస్యల పట్ల ఎప్పటికప్పుడు ఉపాధ్యాయ సంఘాల నాయకులతోని టీచర్ ఎమ్మెల్సీ ల తోని మాట్లాడుతున్నారని అదేవిధంగా త్వరలోనే హెల్త్ కార్డులు ఉద్యోగ ఉపాధ్యాయులకు మంజూరు కాబోతున్నాయని వారన్నారు ఉపాధ్యాయ సంఘాల్లో పెద్ద సంఘమైన పి ఆర్ టి యు టి ఎస్ ఉపాధ్యాయ సమస్యలపై ఎప్పటికప్పుడు పోరాడుతుందని అదేవిధంగా టీచర్ ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి ఉపాధ్యాయ సమస్యలపై ఎప్పుడు రాష్ట్ర విద్యాశాఖ అధికారులతో సంప్రదిస్తున్నారని వారన్నారు రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 20,000 మంది ఉపాధ్యాయులకు పదోన్నతులు లభించాయని వారన్నారు అదేవిధంగా టెట్ సమస్యకు త్వరలోనే పరిష్కారం లభిస్తుందని అన్నారు.కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఆనంద్ రావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వచ్చే విద్యా సంవత్సరం పైలెట్ గా మండలనికి ఒక పాఠశాలలో న్యూ ఎడ్యుకేషన్ పాలసీ 2020 ప్రవేశపెట్టబోతుందని అన్నారు ప్రతి విద్య సంవత్సరం ఆరంభంలోనే ఉపాధ్యాయుల హేతుబద్ధీకరణ బదిలీలు పదోన్నతులు జరిపించాలని వాటి వలన జీరో స్కూల్స్ బెడద తప్పుతుందని వారన్నారు జిల్లా ప్రధాన కార్యదర్శి అమర్నాథ్ రెడ్డి మాట్లాడుతూ ఉద్యోగ ఉపాధ్యాయులకు చాలా కాలం బిల్లులు పెండింగ్లో ఉన్నాయని పిఆర్సి డిఏ పెండింగ్ లో ఉన్నాయని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని వారి కోరారు అనంతరం 2026 టేబుల్ మరియు వాల్ కేలండర్లను శాసనసభ్యులు ఆవిష్కరించారు.ఈ మాసంలో పదవి విరమణ పొందుతున్న ఉపాధ్యాయులను సన్మానించారు ప్రముఖ విద్యావేత్త సరస్వతి శిశు మందిర్,వాణి సహకార జూనియర్ కాలేజ్ వ్యవస్థాపకులు కాసుగంటి సుధాకర్ రావు మృతికి సంతాపంగా ఉపాధ్యాయులు రెండు నిమిషాలు మౌనం పాటించారు 300 మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఉపాధ్యాయ సంఘం మాస పత్రిక సభ్యులు అబ్దుల్ జమీల్ ఏవియన్ రాజు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు జమున కాంగ్రెస్ నాయకులు పెండం రాములు ఒద్ది రామ్మోహన్ రావు శ్రీరామ్ బిక్షపతి దాసరి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# 45వ డివిజన్ అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించండి

### సుడా చైర్మన్ కోమటిరెడ్డి కి యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ అజీమ్ వినతి



**కరీంనగర్ టౌన్ డిసెంబర్ 28( ప్రజా జ్యోతి ):**
కరీంనగర్ నగరంలోని 45వ డివిజన్ (పార్ట్ 36, 14వ డివిజన్ పరిధి)లో నెలకొన్న మౌలిక వసతుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని అండర్ గ్రౌండ్ డ్రైనేజీకి నిధులు కేటాయించాలని ఆదివారం సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డిని కలిసి యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ అజీమ్ వినతి పత్రం సమర్పించారు. డివిజన్‌లో రోడ్ల అధ్వాన్న స్థితిలో ఉండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేక వర్షాకాలంలో మురుగునీరు ఇళ్లలోకి చేరుతున్న పరిస్థితి నెలకొందని లేఖలో పేర్కొన్నారు. వీధిదీపాలు పనిచేయక రాత్రి వేళల్లో భయాందోళన వాతావరణం నెలకొంటోందని తెలిపారు.ప్రత్యేకంగా పేదలు, మధ్యతరగతి ప్రజలు నివసించే ఈ ప్రాంతంలో మౌలిక సదుపాయాల లేమి ప్రజల జీవితాలను తీవ్రంగా ప్రభావితం చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో పలుమార్లు సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినా సమస్యలు పరిష్కారం కాలేదని మహమ్మద్ అజీమ్ పేర్కొన్నారు.ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్న నేపథ్యంలో, 45వ డివిజన్ అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించి, రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు, వీధిదీపాల సమస్యలను శాశ్వతంగా పరిష్కరించాలని కోరారు. అవసరమైతే ప్రత్యేక అధికారులను నియమించి పనులను వేగవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ విషయంపై సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి సానుకూలంగా స్పందించి, తక్షణ చర్యలు తీసుకుంటారని ఆశిస్తున్నట్లు యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ అజీమ్ తెలిపారు.

# అనారోగ్యంతో బాధపడుతున్న కుటుంబాలకు ఆర్థిక భరోసా



**వీణవంక, డిసెంబర్ 28 (ప్రజాజ్యోతి):**
వీణవంక మండలంలోని అనారోగ్యంతో చికిత్స పొందుతున్న పేద లబ్ధిదారులకు సీఎం సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) కింద ఆర్థిక భరోసా లభించింది. హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ ఒడితల ప్రణవ్ చొరవతో 11 గ్రామాలకు చెందిన 15 మంది లబ్ధిదారులకు మొత్తం రూ.5 లక్షల 71 వేల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ప్రణవ్ పంపిణీ చేశారు.చికిత్స ఖర్చులతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న నిరుపేద కుటుంబాలకు ఈ సహాయం ఎంతో ఊరటనిచ్చిందని లబ్ధిదారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, సర్పంచ్‌లు, గ్రామ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# గ్లోబల్ తెలంగాణ అసోసియేషన్ పెద్దపల్లి జిల్లా కార్యవర్గ ప్రమాణస్వీకారం



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజాజ్యోతి), డిసెంబర్ 28:** గ్లోబల్ తెలంగాణ అసోసియేషన్ (జిటిఏ) ఆధ్వర్యంలో ఆదివారం హైదరాబాదులోని అక్షయ కన్వెన్షన్‌లో పెద్దపల్లి జిల్లా కార్యవర్గ ప్రమాణస్వీకారం ఘనంగా నిర్వహించబడింది. యూఎస్ఏ జిటిఏ ఫౌండర్ చైర్మన్ కల్వల విశ్వేశ్వర్ రెడ్డి, జిటిఏ తెలంగాణ ఫౌండర్ మల్లారెడ్డి, తెలంగాణ జిటిఏ ఆర్గనైజర్ జూపల్లి మంజులరావు తదితరులు ముఖ్య అతిథులుగా హాజరై సభ్యులను ప్రమాణ స్వీకారం చేయించారు. పెద్దపల్లి జిల్లా కార్యవర్గానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ మెంబర్ గౌరవ కటారి రేవతి రావు హాజరై అధ్యక్షుడిగా వేల్పూరి సంపత్ రావు, కార్యదర్శిగా డాక్టర్ అశోక్ కుమార్, ఇతర కార్యవర్గ సభ్యుల ప్రమాణస్వీకారం ఘనంగా నిర్వహించారు. కటారి రేవతి రావు మాట్లాడుతూ, “గ్లోబల్ తెలంగాణ అసోసియేషన్ ద్వారా ప్రతి జిల్లాలో కార్యవర్గాలను ఏర్పాటు చేసి విద్య, వైద్యం, సామాజిక సేవా కార్యక్రమాల ద్వారా తెలంగాణ అభివృద్ధికి తోడ్పాటును అందించడమే లక్ష్యం. పెద్దపల్లి జిల్లాలో సాంస్కృతిక సంప్రదాయాలను కాపాడుతూ అవసరమున్న చోట సేవా కార్యక్రమాలను చేపడతాం” అన్నారు. అధ్యక్షులు వేల్పూరి సంపత్ రావు, కార్యదర్శి డాక్టర్ అశోక్ కుమార్ మాట్లాడుతూ, తమపై నమ్మకాన్ని ఉంచినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ, సార్ధకంగా కార్యక్రమాలు నిర్వహించేందుకు 100 శాతం ప్రతిబద్ధతతో పనిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూఎస్ఏ జిటిఏ వ్యవస్థాపకులు కల్వల విశ్వేశ్వర్ రెడ్డి, మల్లారెడ్డి, మంజులరావు, మదగొని విజయ రెడ్డి, జూలపల్లి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పాతకుల అనిల్, కార్యవర్గ సభ్యులు కంకటి శ్రీనివాస్, డివిఎస్ మూర్తి, తడుపునూరి శ్రీనివాస్, మదగొని వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# మంథనిలో ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**మంథని డిసెంబర్ 28 (ప్రజాజ్యోతి):** మంథని మండల, పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ఆవిర్భవ వేడుకలు మంథని పోలీస్ స్టేషన్ సమీపంలోని కాంగ్రెస్ జెండా గద్దె వద్ద ఆదివారం జెండా ఎగరవేసి ఆవిర్భవ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. రాష్ట్ర ఐటీ పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించామన్నారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆయిలి ప్రసాద్, మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుదుల వెంకన్న, ప్రచార కమిటీ చైర్మన్ ఓడ్నాల శ్రీనివాస్, సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, ఎలక్ట్రిసిటీ బోర్డ్ మెంబర్ శశిభూషణ్ కాచే, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీరాంబాంట్ల సంతోషిని శ్రీనివాస్, మున్సిపల్ మాజీ చైర్మన్ పెంద్రు రమ, వర్కింగ్ ప్రెసిడెంట్ బూడిద శంకర్, మాజీ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎరుకల ప్రవీణ్ లు ప్రసంగించారు.మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ళ శ్రీనుబాబు అడుగుజాడల్లో నడుస్తూ కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తామని నాయకులు అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రయాణం కేవలం రాజకీయ చరిత్ర కాదు. అది త్యాగం నుంచి స్వప్నం వరకు, ఉద్యమం నుంచి పరిపాలన వరకు సాగిన భారత ప్రజాస్వామ్య గాథ, నిన్నటి పోరాటం, నేటి ఆలోచన, రేపటి ఆశ ఈ మూడింటి మధ్య వంతెనగా కాంగ్రెస్ పార్టీ నిలిచిందన్నారు.ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను అధిక సంఖ్యలో గెలిపించినందుకు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ప్రజల పార్టీ ప్రజల కోసం ఎల్లప్పుడు ముందుండి కొట్లాడే పార్టీ అని తెలియజేశారు.గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు బలమైన పునాదులు వేసిందనీ యూపీఏ పాలనతోనే సమాచార హక్కు చట్టం %-%2005 పౌరులకు ప్రభుత్వాన్ని ప్రశ్నించే హక్కును కల్పించింది. విద్యాహక్కు చట్టం 2009 6 నుంచి 14 ఏళ్ల పిల్లలకు ఉచిత, తప్పనిసరి విద్యను మౌలిక హక్కుగా మార్చిందనీ, ఆహార భద్రత చట్టం ల %-%2013 పేదలకు తక్కువ ధరలకు ఆహార ధాన్యాలు లభించేలా చేసి, కోట్లాది కుటుంబాలకు ఆహార భరోసాను కల్పించిందన్నారు. అటవీ హక్కుల చట్టం 2006 అడవుల్లో నివసించే గిరిజనులకు భూమిపై, వనరులపై హక్కులు కల్పించిందని, 2013 భూ సేకరణ చట్టం భూమి సేకరణలో రైతులకు న్యాయమైన పరిహారాన్ని తప్పనిసరి చేసిందన్నారు. ఇందుకు భిన్నంగా గత 12 ఏళ్లుగా కేంద్రంలోని నరేంద్ర మోదీ, బీజేపీ ప్రభుత్వం ప్రజావ్యతిరేక విధానాలను అవలంబిస్తుందన్నారు. మరో పక్క పక్కరూపాయి మారకం విలువ రోజురోజుకు పడిపోతున్నదని, నిత్యావసర వస్తువుల ధరలు పెరిగిపోతున్నాయనీ. నోట్ల రద్దు, జీఎస్టీతో ఆర్థిక వ్యవస్థ కుదేలైందన్నారు. దేశంలో మతం పేరుతో నిత్య దాడులు పెట్రేగిపోతున్నాయని, గత దశాబ్ద కాలంలో ఒక్క సాగునీటి ప్రాజెక్టు నిర్మించలేదన్నారు. కాంగ్రెస్ హయాంలో ఎన్నో ఐఐటీ, ఐఐఎం వంటి అత్యున్నత విద్యా సంస్థలు మేధో వనరులను సృష్టించి దేశాన్ని విజ్ఞాన ఆధారిత దేశంగా తీర్చిదిద్దాడం జరిగిందన్నారు. కానీ బీజేపీ హయాంలో ఎన్ని కేంద్రీయ విద్యా సంస్థలు, విశ్వవిద్యాలయాలు ప్రారంభమయ్యాయో లెక్క చూస్తే నిరాశ కలుగుతుందన్నారు. ప్రజా సంక్షేమం అభివృద్ధి గాలికి మరిచి మోడీ ప్రభుత్వం రాష్ట్రాల్లో ప్రాంతీయ పార్టీలను విచ్ఛిన్నం చేసి, ప్రభుత్వాలను కూలగొట్టే పని మీద ఎక్కువ దృష్టి పెట్టారని,. ఓట్ చోరీతో ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారనికేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వానికి ప్రజలే బుద్ధి చెప్పే రోజులు దగ్గరకు వచ్చాయన్నారు. మళ్ళీ తమ నాయకుడు రాహుల్‌గాంధీ నాయకత్వంలో దేశ వ్యాప్తంగా కాంగ్రెస్ జెండా ఎగురవేస్తామని, అందుకు తెలంగాణ నుంచి బీజం పడిందని రాష్ట్రంలోని ప్రజాపాలన దేశానికే ఆదర్శంగా నడుస్తున్నదని దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ పుంజుకొని మళ్ళీ కేంద్రంలో అధికారాన్ని చేపట్టి ప్రజల ఆశయాలు, ఆకాంక్షలు నెరవేరుస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచులు, ఉప సర్పంచ్ లు, వార్డు సభ్యులు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకురాలు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

# సిరిసేడు లో కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**జమ్మికుంట,డిసెంబర్28 ( ప్రజాజ్యోతి ):** ఇల్లందకుంట మండలం సిరిసేడు లో కాంగ్రెస్ పార్టీ 141వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలలో భాగంగా గ్రామ శాఖ అధ్యక్షులు భోగం సాయిరాం కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వంగ రామకృష్ణ మాట్లాడుతూ.. 141 సంవత్సరాల సుదీర్ఘ చరిత్ర గల కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాల హయంలోదేశవ్యాప్తంగాభారీసాగునీటిప్రాజెక్టులు,విద్యాలయాలు,ఆరోగ్యకేంద్రాలు,ఎయిర్పోర్టు జాతీయ రహదారులు, నిర్మించారని తెలిపారు. బీజేపీ ప్రభుత్వం మాత్రం ప్రభుత్వ రంగాలను ప్రైవేట్ పరం చేస్తూ ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తుందని మండిపడ్డారు. మహాత్మ గాంధీ జాతీయ హామీ పథకం లో జాతిపిత మహాత్మాగాంధీ పేరు మార్చడం వెనుక బిజెపి కుట్ర ఏముందని ప్రశ్నించారు..బీజేపీకి ప్రజలు బుద్ధి చెప్పే రోజులు దగ్గరకు వచ్చాయని అన్నారు..ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు రెడ్డి సారంగం, కాంగ్రెస్ గ్రామ ఉపాధ్యక్షులు పుట్ట రాజు, రఫీ, భోగం చిరంజీవి,సాంబమూర్తి, మురహరి రాజు,చిన్న మహిపాల్,సోషియల్ మీడియా ఇంచార్జ్ గొట్టే శేఖర్, యూత్ నాయకులు,భోగం శ్యాం,రాజు,శ్రీను,మద్రి సాయి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మంథనిలో మహాత్మా గాంధీ విగ్రహం వద్ద కాంగ్రెస్ శ్రేణుల నిరసన



**మంథని, డిసెంబర్ 28 (ప్రజాజ్యోతి):** జాతీయ ఉపాధి హామీ చట్టం పథకంలో మహాత్మా గాంధీ పేరును తొలగించి కొత్త పథకాన్ని తెస్తూ బీజేపీ కుట్రలు చేస్తుందని ఆరోపిస్తూ మంథని మండల, పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం నిరసన చేపట్టారు. కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఏఐసీసీ, టీపీసీసీ పిలుపు మేరకు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశాలతో మంథని గాంధీచౌక్ లోని మహాత్మ గాంధీ విగ్రహంకు పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం గాంధీ విగ్రహం ఎదుట నుదుటికి నల్ల రిబ్బన్లు ధరించి నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ గత 12 ఏళ్లుగా కేంద్రంలోని నరేంద్ర మోదీ నాయకత్వంలోని బీజేపీ ప్రభుత్వం ప్రజావ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నదని ప్రభుత్వరంగ సంస్థలైన ఎయిర్‌పోర్టులు, పోర్టులు, బొగ్గు గనులు, జాతీయ రహదారులను ప్రైవేటు పరం చేస్తుందన్నారు. ఉపాధి హామీ చట్టంలో మహాత్మాగాంధీ పేరు తొలగించి వికసిత్ భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ ఆజీవికా మిషన్ (గ్రామీణ్) చట్టం అని పేరును మర్చి, ఆ చట్టంలో నిబంధనలు మర్చి, ఆ చట్టాన్ని దాదాపు నిర్వీర్యం చేసిందన్నారు. రైతు, కార్మిక వ్యతిరేక చట్టాలు తీసుకొచ్చి ఇబ్బందులకు బీజేపీ చేస్తున్న కుట్రలను దేశ ప్రజలకు తెలిపేందుకే నిరసన చేపట్టినట్లు పేర్కొన్నారు.కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ఆయిలి ప్రసాద్, మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుదుల వెంకన్న, ప్రచార కమిటీ చైర్మన్ ఓడ్నాల శ్రీనివాస్, ఎలక్ట్రిసిటీ బోర్డ్ మెంబర్ శశిభూషణ్ కాచే, సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీరాంబాంట్ల సంతోషిని శ్రీనివాస్, మున్సిపల్ మాజీ చైర్మన్ పెంద్రు రమా, కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఇన్చార్జ్ ఆరెల్లి కిరణ్ గౌడ్, మాజీ కౌన్సిలర్లు శ్రీపతి బానయ్య, ఆకుల శ్రీనివాస్, నక్క నాగేంద్ర, మర్పాక నిహారిక, వీకే రవి, కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్ నేతలు నూతనంగా ఎన్నికైన సర్పంచులు, ఉప సర్పంచ్లు పాల్గొన్నారు.

# ఇల్లందకుంట కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**జమ్మికుంట, డిసెంబర్28 ( ప్రజాజ్యోతి ):**

ఇల్లందకుంట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావం సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు పెద్ది కుమార్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ జెండా ఆవిష్కరణ చేశారు...ఈ సందర్భంగా మండల అధ్యక్షులు పెద్ది కుమార్ సీనియర్ నాయకులు కనుమల్ల సంపత్ మాట్లాడుతూ... దేశ చరిత్రలో కాంగ్రెస్ పార్టీ ప్రజాస్వామ్యంలో



మైలురాయి. భారతదేశ ప్రజాస్వామ్య వ్యవస్థ రూపకల్పనలో కాంగ్రెస్ పార్టీ పాత్ర అత్యంత కీలకం అన్నారు. స్వాతంత్య్ర పోరాటం నుంచి ఇప్పటి వరకూ దేశాన్ని ముందుకు నడిపించిన అనేక చారిత్రక నిర్ణయాలు కాంగ్రెస్ ప్రభుత్వాల కాలంలోనే జరిగాయి. భారత రాజ్యాంగం, సార్వత్రిక ఓటు హక్కు, సెక్యులరిజం, ఫెడరలిజం వంటి ప్రజాస్వామ్య మూల స్తంభాలను బలపరిచిన ఘనత కాంగ్రెస్‌కే దక్కుతుందని పేర్కొంది.జాతీయ ఉపాధి హామీ పథకం పేరులో కేంద్ర ప్రభుత్వం గాంధీజీ పేరు తొలిగించినందుకు ఇల్లందకుంట కాంగ్రెస్ నాయకులు నిరసన కార్యక్రమం నిర్వహించారు.. దేశం కోసం ప్రాణ త్యాగం చేసిన మహాత్మా గాంధీ పేరును తొలిగించి ఒక దుశ్చర్యకు తెరలేపిందని మండిపడ్డారు.. గాంధీజీ ని అవమానించిన కారణంగా నిరసన వ్యక్తం చేశామని అన్నారు. బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పూర్తిగా దేశ గౌరవాన్ని దెబ్బతీసేలా బీజేపీ విధానం కొనసాగుతోందని అన్నారు. జాతి పిత మహాత్మా గాంధీ పేరును తొలగించడాన్ని వ్యతిరేకిస్తూ తీవ్రంగా ఖండిస్తున్నాం.భారతదేశ గ్రామీణ కార్మికులకు గౌరవం, ఉపాధి, న్యాయమైన మరియు సకాలంలో పరిహారం పొందే హక్కును పొందేందుకు మేము సమిష్టిగా పోరాడుతామని అన్నారు.బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగ వ్యతిరేక, ప్రజాస్వామ్య వ్యతిరేక విధానాలను మానుకోకుంటే ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో కళ్లెం సత్యనారాయణ రెడ్డి సర్పంచులు కోరకండ్ల శ్రీనివాస్, ముప్పే కుమార్, ఆరెల్లి రమేష్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పెద్ది శివకుమార్, ధర్మకర్తలు కారింగుల రాజేందర్, బొమ్మ శ్రీనివాస్, గ్రామ శాఖ అధ్యక్షులు మీసా రాజయ్య, మర్రి వీరారెడ్డి, బైరెడ్డి కొండల్ రెడ్డి, మేకల సురేష్, మూడెడ్ల రమేష్, తోడేటి కిషన్, ఎండి అజ్గర్, మారేపల్లి వేణు, రావుల రాజబాబు, గైకోటి రాజు, తోడేటి మధు,, సరిగుమ్మల సదానందం, పెరుమండ్ల రవికుమార్, మారపల్లి సుజన్ బాబు, ఆరే రమేష్ రెడ్డి, మంకు ఐలయ్య, గొట్టె రాజశేఖర్ భోగం చిరంజీవి డిష్ రాజు భోగం సాయిరాం నేరెళ్ల సచిన్ తదితరులు పాల్గొన్నారు.

# గాంధీ చిత్రపటాలతో సుడా చైర్మన్ నరేందర్ రెడ్డి నిరసన

**కరీంనగర్ టౌన్ డిసెంబర్ 28 (ప్రజాజ్యోతి ):**

జాతీయ ఉపాధి హామీ పథకానికి గాంధీ పేరు తొలగించడం పై సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి కొత్తపల్లి మండలం ఎల్గందల్ లో నిరసన కార్యక్రమం నిర్వహించారు.గ్రామ సర్పంచ్ నిమ్మల అంజయ్య ఆధ్వర్యంలో జరిగిన నిరసన కార్యక్రమాన్ని ఉద్దేశించి సుడా చైర్మన్ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామ



స్వరాజ్యం కోసం పరితపించిన మహాత్మా గాంధీ పేరుతో ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు ఉపాధి కల్పించాలన్న ఉద్దేశంతో ఈ పథకాన్ని తీసుకొచ్చిందని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం దాన్ని నిర్వీర్యం చేయడానికి కుట్ర పన్నిందని ఆ పథకానికి మహాత్మా గాంధీ పేరు తొలగిస్తూ పార్లమెంటులో బిల్లు ప్రవేశపెట్టడం సిగ్గుచేటని మండిపడ్డారు.ఈ కార్యక్రమంలో కొత్తపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పంజాల స్వామి గౌడ్,ఎల్గందల్ ఉప సర్పంచ్ దేశికంటి కుమార్,గ్రామశాఖ అధ్యక్షుడు ఆరె మల్లేశం,మాజీ ఎంపీటీసీ మంద రమేష్,జిల్లా బీసి సెల్ ఉపాధ్యక్షులు గుండా మల్లేశం,సీనియర్ కాంగ్రెస్ నాయకులు బోనాల అశోక్ మరియు వార్డు సభ్యులు జెట్టి సత్యనారాయణ,చిన్న మల్లేశం,గుండా మల్లయ్య,వంగ కొమురెల్లి,మంగళపల్లి అనిల్,దశికంటి రాజేందర్,బోనాల పద్మ పరుశరామ్,బోనాల లావణ్య లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ బంగారు స్వామి పుట్టినరోజు సందర్భంగా పలు స్వచ్ఛంద కార్యక్రమాలు

### -రెనే హాస్పిటల్ లో మరియు-మాతా శిశు కేంద్రంలో బ్లాంకెట్ మరియు పండ్ల పంపిణీ

**కరీంనగర్ టౌన్ డిసెంబర్ 28 (ప్రజా జ్యోతి ):**

నేడు రెనే హాస్పిటల్ చైర్మన్ ప్రొఫెసర్ డా.బంగారి స్వామి పుట్టిన రోజును పురస్కరించుకొని నేడు రెనే హాస్పిటల్ లో మరియు స్థానిక మాతా శిశు కేంద్రంలో సుమారు 250 మంది పేషెంట్లకు బ్లాంకెట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా రెనే హాస్పిటల్ లో అతి త్వరలో రోబోటిక్ కీలు మార్పిడి చికిత్సను అందరికీ అందుబాటులోకి తీసుకు రావడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ గుండె వ్యాధి నిపుణులు డా.సురేష్ కుమార్, క్రిటికల్ కేర్ వైద్యులు డా. కృష్ణా రెడ్డి, పీస్ కమిటీ సభ్యులు యం. ఏ. గఫార్ లయన్, ఫహద్ సిద్దికి, కాంగ్రెస్ నాయకులు అస్గర్ హుస్సేన్, అబ్దుల్ రెహమాన్, మహమ్మద్ తాజ్, నాగరాజులతో పాటు రెనే హాస్పిటల్ నాన్



క్లినికల్ డైరెక్టర్ మేకల అరవింద్ బాబు, లీగల్ అడ్వైజర్స్ సంతోష్ కుమార్, రాజేష్ మరియు హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

# శౌర్య విజయ్ దివస్ వేడుకలను జయప్రదం చేయండి

### సమతా సైనిక దళ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డా, మార్షల్ దుర్గం నగేష్

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,(ప్రజాజ్యోతి):**

జనవరి 1 న హైదరాబాదులో నిర్వహించనున్న భీమా కోరేగావ్ శౌర్య విజయ్ దివస్ వేడుకలకు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అంబేద్కరిస్టులు, బుద్ధిస్టులు, మేధావులు, విద్యార్థులు మరియు అభ్యుదయ భావజాలం కలిగిన ప్రతి ఒక్కరూ ఈ చారిత్రాత్మక కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని సమతా సైనిక దళ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ మార్షల్ దుర్గం నగేష్ పిలుపునిచ్చారు, **కార్యక్రమ వివరాలు:**మార్చ్ పాస్ట్: ఉదయం 10:30 గంటలకు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ స్ఫూర్తి భవన్ నుండి లోయర్ ట్యాంక్ బండ్ వరకు సమతా సైనిక దళ్ సైనికులచే కవాతు నిర్వహించబడుతుంది. అనంతరం 11:45 గంటలకు



బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి గౌరవ వందనం సమర్పిస్తారు.**జాతీయ సెమినార్:** మధ్యాహ్నం 2:30 గంటలకు లక్డీకాపూల్‌లోని ప్రబుద్ధ భారత్ భవనంలో "నేషనాలిటీ – ఇండియన్స్ (భారత్ రాష్ట్ర నిర్మాణం)" అనే అంశంపై జాతీయ సదస్సు నిర్వహించబడుతుంది.**అవార్డుల ప్రదానం:** సాయంత్రం 4:30 గంటలకు సమాజ సేవలో విశేష కృషి చేసిన వారికి "దేవనామ్ ప్రియదర్శిని సామ్రాట్ అశోక్" అవార్డులను ప్రదానం చేయనున్నట్లు ఆయన తెలిపారు. బాబాసాహెబ్ ఆశయాలను, భీమా కోరేగావ్ వీరుల పోరాట పటిమను స్మరించుకుంటూ ప్రతి ఒక్కరూ నీలి సైనికులై కదలాలని డాక్టర్ నగేష్ కోరారు.

# గ్రీన్ ఇండియా ఛాలెంజ్‌లో భాగంగా మేడిపల్లి శివాలయం ఆవరణలో మొక్కలు నాటిన హరిత సేన

**మేడిపల్లి డిసెంబర్ 28 (ప్రజా జ్యోతి ):**

మాజీ రాజ్యసభ సభ్యులు జోగినిపల్లి సంతోష్ కుమార్ ప్రారంభించిన గ్రీన్ ఇండియా ఛాలెంజ్ కార్యక్రమంలో భాగంగా మేడిపల్లి మండలంలోని శివాలయం ఆవరణలో హరిత సేన సభ్యులు మొక్కలు నాటారు.ఈ సందర్భంగా గ్రీన్ ఇండియా ఛాలెంజ్ టీమ్ రాష్ట్ర సభ్యులు కమల్ గౌడ్ మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణ లక్ష్యంతో ప్రారంభమైన గ్రీన్ ఇండియా ఛాలెంజ్ గత 8 సంవత్సరాలుగా రాష్ట్రవ్యాప్తంగా విజయవంతంగా కొనసాగుతుందని తెలిపారు. ప్రతి జిల్లా, నియోజకవర్గం, మండలాల వారిగా హరిత సేన విస్తరించి పనిచేస్తోందని వివరించారు.సామాన్య ప్రజల నుంచి సెలబ్రిటీ ల వరకు ప్రతి ఒక్కరూ ఈ ఉద్యమంలో భాగస్వాములై కోట్ల సంఖ్యలో మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామంలో నూతన హరిత సేన కమిటీని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమం ద్వారా గ్రామంలో పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంపొందించి, హరిత పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా ముందుకు



రావాలని నాయకులు కోరారు.ఈ కార్యక్రమంలో మేడిపల్లి గ్రామ సర్పంచ్ మకిలి దాస్, ఉప సర్పంచ్ తోపారపు అర్జున్, గ్రామ వార్డు సభ్యులు నూతన కమిటీ సభ్యులుగా చిన్న మాధవ్, గోపి రాజ్, అబ్దుల్ మజీద్, అబ్దుల్ రహీమ్, బుయ్య నందు, శ్రీపతి సంజీవ్, రిటైర్డ్ ఆర్మీ ప్రకాష్, గ్రామ కో–ఆప్షన్ సభ్యులు అన్వర్,ఎండీ కరీం,రిజ్వాన్ ఆలయ పూజారి తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి సమక్షంలో సర్పంచ్ జన్మదిన వేడుకలు

**ధర్మారం,డిసెంబర్ 28 ( ప్రజా జ్యోతి న్యూస్):**

ధర్మారం మండలం కొత్తూరు గ్రామ సర్పంచ్ భూక్య సంగీత జన్మదిన వేడుకలను రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సమక్షంలో ఆదివారం ధర్మపురి క్యాంపు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి మంత్రి అడ్లూరి పుట్టినరోజు కేక్ కట్ చేయించి సర్పంచ్ భూక్య సంగీతకు శు



భాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ధర్మారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ లావుడ్య రూప్లా నాయక్,పార్టీ మండల అధ్యక్షుడు గాగిరెడ్డి తిరుపతి రెడ్డి,సీనియర్ నాయకులు ప్రదీప్ రెడ్డి,మాజీ ప్రజా ప్రతినిధులు,కొత్తూరు గ్రామ కాంగ్రెస్ నాయకులు,వార్డు సభ్యులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బ్యాట్,బాల్‌ల తో మత్తుకు చెక్

## - కోరుట్లలో యువతకు దిశ చూపిన అజార్ భాయ్ క్రికెట్ ఛాంపియన్ ట్రోఫీ






**కోరుట్ల, డిసెంబర్ 28 ప్రజాజ్యోతిః** నేటి సమాజంలో యువత మత్తు పదార్థాల మాయలో పడిపోతున్న వేళ ఆట ఆయుధం, క్రీడే పరిష్కారం అనే నినాదంతో కోరుట్ల పట్టణంలో నిర్వహించిన అజార్ భాయ్ క్రికెట్ ఛాంపియన్ ట్రోఫీ యువతకు కొత్త దారిని చూపింది. కాలేజ్ గ్రౌండ్ వేదికగా రోజుల తరబడి సాగిన ఈ టోర్నమెంట్ ఆదివారం ఘనంగా ముగిసి, క్రీడల ద్వారా సామాజిక బాధ్యతను గుర్తు చేసిన ఒక ఆదర్శ కార్యక్రమంగా నిలిచింది.ఆదివారం జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో మోమిన్‌పుర జట్టు, షాహిద్ 11 జట్టు తలపడ్డాయి. ప్రతి బంతికి ఉత్కంఠ ప్రతి పరుగుకు ఉద్రూతలూగిన ప్రేక్షకులు చివరి వరకు శ్వాస ఆపుకుని చూసిన మ్యాచ్‌లో అద్భుతమైన ఆటతీరుతో షాహిద్ 11 జట్టు విజేతగా నిలిచింది. ఓటమి ఎదురైనా మోమిన్‌పుర జట్టు పోరాట స్ఫూర్తి అందరి మనసులను గెలుచుకుంది.విజేతగా నిలిచిన షాహిద్ 11 జట్టుకు రూ.80,000 నగదు బహుమతి,రన్నర్‌అప్‌గా నిలిచిన మోమిన్‌పుర జట్టుకు రూ.40,000 నగదు బహుమతి అందజేశారు.అలాగే ఉత్తమ బ్యాట్స్‌మన్, బౌలర్, ఆల్‌రౌండర్‌లకు ప్రత్యేక బహుమతులు ప్రదానం చేయడం జరిగింది.ఈ ఫైనల్ మ్యాచ్‌కు ముఖ్య అతిథులు గా హాజరైన కోరుట్ల ఎమ్మెల్యే చిరంజీవి, విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా యువతను ఉద్దేశించి వారు మాట్లాడుతూ కోరుట్ల పట్టణంలో ఇలాంటి క్రీడా టోర్నమెంట్లు జరగడం గర్వకారణం.యువత గంజాయి, సిగరెట్, గుట్కా వంటి మత్తు పదార్థాలకు బానిస కాకుండా క్రీడల వైపు అడుగులు వేయాలి.ఈ టోర్నమెంట్ యువత జీవితాలకు దిశ చూపించే ఒక గొప్ప ప్రయత్నం అని అన్నారు. అజార్ భాయ్ ఆలోచన,ఒక ఉద్యమం ఈ టోర్నమెంట్ కేవలం ఆటలకే




పరిమితం కాలేదు యువత భవిష్యత్తుపై బాధ్యతతో ముందుకు వచ్చిన అజార్ భాయ్ ఆలోచన ఇది చెడు అలవాట్ల బారిన పడుతున్న యువతను క్రీడల వైపు మళ్లించాలనే ఉద్దేశంతో ఈ ఛాంపియన్ ట్రోఫీని నిర్వహించి, సమాజానికి ఒక బలమైన సందేశాన్ని అందించారు.ముఖ్య అతిథులు, క్రీడాభిమానులు, పెద్దలు అజార్ భాయ్ పాటు టోర్నమెంట్ నిర్వాహక బృందాన్ని హృదయపూర్వకంగా అభినందించారు. క్రీడలతోనే ఆరోగ్యకరమైన సమాజం ఈ టోర్నమెంట్ ద్వారా కోరుట్ల యువతకు,ఆటలే లక్ష్యంగా,ఆరోగ్యమేసంపదగా,క్రమశిక్షణే జీవితంగామార్చే సందేశం అందింది.అలాగే ఈ సందర్భంగా ఐకాన్ టూర్స్ అండ్ ట్రావెల్ నిర్వాహకు అక్బరోద్దీన్ మాట్లాడుతు ఇది ఆరంభం మాత్రమే.కోరుట్ల యువతను చెడు మార్గాల నుంచి దూరం చేయడానికి ఇలాంటి క్రీడా కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తాం అని స్పష్టం చేశారు. ప్రజల నుంచి విశేష స్పందన కాలేజ్ గ్రౌండ్ వద్ద రోజూ వేలాది మంది క్రీడాభిమానులు హాజరై ఆటగాళ్లను ప్రోత్సహించారు. అజార్ భాయ్ క్రికెట్ ఛాంపియన్ ట్రోఫీ కోరుట్ల చరిత్రలో ఒక సామాజిక ఉద్యమంలా నిలిచిపోయింది.ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ముక్కెర చంద్రశేఖర్, కోరుట్ల ట్రస్మా అధ్యక్షులు ఏ.ఏ బారి, మైనార్టీ రిపోర్టర్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యదర్శి ముక్రం బైగ్, మైనార్టీ రిపోర్టర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు సుజాయిత్ అలీ, ఖలీల్ పాషా లు నిర్వాహకులు ఆర్షద్,రిజ్వాన్, సోనా,హస్సన్, సిరికొండ మస్జీద్ ఉపాధ్యక్షులు ముజీబ్, అత్తర్,అస్లాం తదితరులు పాల్గొన్నారు.

# రాజన్న ఆలయం విస్తరణ పనులు వేగవంతం చేయాలి ప్రభుత్వ విప్



**వేములవాడ డిసెంబర్, 28:ప్రజ జ్యోతిః** వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం విస్తరణ పనులు మరింత వేగవంతంగా చేపట్టాలని ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ అధికారులను ఆదేశించారు.ఆదివారం సాయంత్రం ఆయన తన క్యాంప్ కార్యాలయంలో రాజన్న ఆలయం విస్తరణ పనులపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో మాట్లాడారు. వేములవాడకు వచ్చే భక్తులకు ఎలాంటి లోటుపాట్లు కలగకుండా, దర్శన సౌకర్యాలు, మౌలిక వసతులు పకడ్బందీగా కల్పించాలని సూచించారు. ఆలయ విస్తరణ పనులు నిర్ణీత కాలవ్యవధిలో నాణ్యతతో పూర్తి చేయాలని అధికారులను కోరారు.ఈ సమావేశంలో ఆర్కిటెక్ట్ శ్రీ సూర్యనారాయణ మూర్తి, ఐఐటీ ప్రొఫెసర్ శ్రీ సుబ్రహ్మణ్యం, స్ట్రక్చరల్ ఇంజనీర్ శ్రీధర్ రెడ్డి, ఆర్ అండ్ బీ, బీఎస్సీ ఎస్సీ అధికారులు రాము, ఈ నరసింహా చారి, దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారి సవతినాయగం వల్లి నాయకం, ఈఈ దుర్గాప్రసాద్, ఆలయ ఈవో రమాదేవి, ఆలయ ఈఈ రాజేష్, డీఈలు రఘునందన్, మైపాల్ రెడ్డి, ఏఈఓ అశోక్ కుమార్, ఆలయ అర్చకులు చంద్రగిరి శరత్, మామిడిపల్లి శరత్‌తో పాటు ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# జాతీయస్థాయి హాకీ పోటీలకు హుజురాబాద్ విద్యార్థిని ఎంపిక



**హుజురాబాద్, డిసెంబర్ 28, ప్రజా జ్యోతి :** హుజురాబాద్ పట్టణానికి చెందిన మహ్మద్ నూరిన్ జాతీయస్థాయి హాకీ పోటీలకు ఎంపికయ్యారు. ఈనెల 25న వనపర్తి లో జరిగిన అండర్ 14 హాకీ పోటీలలో పాల్గొన్న నూరిన్ అత్యంత ప్రతిభ కనబరిచి జాతీయస్థాయి పోటీలకు ఎంపిక అయినట్లు మాంటెస్సోరి పాఠశాల ప్రధానోపాధ్యాయులు గీతా షాజు తెలిపారు. జనవరి 2న మధ్యప్రదేశ్ లోని గ్వాలియర్ లో జరిగే జాతీయస్థాయి అండర్ 14 బాలికల హాకీ పోటీలలో పాల్గొననున్నట్లు ఆమె తెలిపారు.

# రాష్ట్రస్థాయి టీఎంఎఫ్ పోటీలకు ఎంపికైన గురుకుల విద్యార్థి అశ్విత



**చొప్పదండి, డిసెంబర్ 28(ప్రజా జ్యోతి):** చొప్పదండి పట్టణంలోని సాంఘిక సంక్షేమ శాఖ బాలికల గురుకుల పాఠశాల విద్యార్థి ఎం.అశ్విత తెలంగాణ గణిత శాస్త్ర ఫోరం ఆధ్వర్యంలో నిర్వహించిన గణిత ప్రతిభ పాటవపోటీలలో అత్యంత ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు గురుకుల ప్రిన్సిపల్ ఎల్.స్వాతి తెలిపారు. కరీంనగర్ జిల్లా కేంద్రంలో తెలంగాణ గణిత ఫోరం ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి ప్రతిభ పాటవ పోటీలలో పాల్గొని జిల్లా స్థాయిలో ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకొని జనవరి 4న రాష్ట్రస్థాయిలో హైదరాబాదులో నిర్వహించే పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రస్థాయికి ఎంపికైన ఎం. అశ్వితను గణితశాస్త్ర గురుకుల ఉపాధ్యాయులు కే.రజిత, టి.స్వప్న లను ప్రిన్సిపల్ స్వాతి ప్రత్యేకంగా అభినందించారు. గురుకులంలో విద్యార్థులకు ప్రభుత్వ ఆదేశాల మేరకు అన్ని రంగాలలో విద్యార్థులను తీర్చిదిద్దుతున్నామని తెలిపారు.

# ఖనిలో కాంగ్రెస్ పార్టీ 141వ ఆవిర్భావ వేడుకలు

**గోదావరిఖని , డిసెంబర్ 28(ప్రజా జ్యోతి):** రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో కాంగ్రెస్ పార్టీ 141వ ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించారు.శివాజీ నగర్ షాపింగ్ కాంప్లెక్ ప్రధాన కూడలిలో జరిగిన కార్యక్రమానికి రామగుండం కార్పొరేషన్ అధ్యక్షులు బొంతల రాజేష్ హాజరై పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు.అనంతరం మహాత్మా గాంధీ గ్రామీణ జాతీయ ఉపాధి హామీ పథకం తొలగించడాన్ని నిరసిస్తూ నల్ల బ్యాడ్జిలతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రధాన చౌరస్తాలోని గాంధీ విగ్రానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం రామగుండం కార్పొరేషన్ అధ్యక్షులు బొంతల రాజేష్,టౌన్ అధ్యక్షులు తిప్పారపు శ్రీనివాస్,కాల్వ లింగ స్వామి,మాదరబోయిన రవి కుమార్,గట్ల రమేష్,ఎన్ ఎస్ యు ఐ నాయకులు ఉదయ్ రాజ్ మాట్లాడుతూ వైద్యం, ప్రాజెక్టులు,పరిశ్రమలు బ్యాంకింగ్ ఇన్సూరెన్స్ ఐటీ పరిశ్రమలు ఇలా అన్ని రంగాల అభివృద్ధి చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందన్నారు.దేశానికి కాంగ్రెస్ పార్టీ చేసిన సేవలను కొనియాడారు.పార్టీ గోదావరిఖని టౌన్ అధ్యక్షులు తిప్పారపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ,దాని అనుబంధ సంఘాల నాయకులు ముస్తఫా,సుతారి లక్ష్మన్ బాబు,బొమ్మక రాజేష్,కొప్పుల శంకర్,చుక్కల శ్రీనివాస్,ఉమా సాంబ మూర్తి,దూలికట్ట సతీష్,కొమ్ముచేణు,ఎండియాకుబ్,పంజా,శ్రీనివాస్,శోభ,స్వప్న,శాంతి,న జీముద్దీన్,మేకలపోషం,ఉల్లంగుల రమేష్,గడ్డం శ్రీనివాస్,అశోక్,కుంట సాది,బర్ల స్వామి,పీక అరుణ్ కుమార్,హమీద్,శివ పాల్గొన్నారు.



# బట్టీల్లో నలిగిపోతున్న బాల్యం

**ఇటుక బట్టీల్లో నిబంధనల ఉల్లంఘనలు - కార్మికులపై కొనసాగుతున్న దోపిడి**

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, (ప్రజా జ్యోతి), డిసెంబర్ 28:** "బట్టీల్లో నలిగిపోతున్న బాల్యం – ఇటుక బట్టీల్లో నిబంధనలకు తిలోదకాలు" అన్న నినాదం నేడు పెద్దపల్లి జిల్లాలోని ఇటుక బట్టీల వాస్తవ పరిస్థితికి అద్దం పడుతోంది. వలస జీవనం, దారిద్ర్యం, ఉపాధి లేమి నేపథ్యంలో వందలాది కుటుంబాలు ఇటుక బట్టీల్లో బానిస జీవితం గడుపుతున్నాయి. ఇందులో అత్యంత దారుణమైన విషయం ఏమిటంటే%ొ% చిన్నారుల బాల్యం ఇటుక మట్టిలో కలిసిపోతోంది. జిల్లాలోని అనేక ఇటుక బట్టీల్లో కార్మిక చట్టాలు, బాల కార్మిక నిషేధ చట్టం, కనీస వేతన చట్టాలు కాగితాలకే పరిమితమయ్యాయి. చిన్న వయసులోనే పిల్లలు ఇటుక మోసే పనులు చేయడం, మట్టిని తవ్వడం, ఎండలో గంటల తరబడి పనిచేయడం సాధారణ దృశ్యంగా మారింది. విద్యకు దూరమై, ఆటపాటలకు దూరమై, చిన్నారులు శ్రమకు బానిసలవుతున్నారు. ఇటుక బట్టీల యజమానులు ముందస్తు రుణాల పేరిట కార్మికులను కట్టిపడేస్తూ, సంవత్సరాల తరబడి అదే బట్టీలో పని చేయించే విధానం కొనసాగుతోంది. కనీస భద్రతా ఏర్పాట్లు లేకుండా, ఆరోగ్య సమస్యలు పట్టించుకోకుండా పని చేయించడం వల్ల మహిళలు, పిల్లలు తీవ్ర అనారోగ్యానికి గురవుతున్నారు. తాగునీరు, మరుగుదొడ్లు, నివాస వసతులు వంటి కనీస సదుపాయాలు కూడా చాలా చోట్ల లేవు. నిబంధనల ప్రకారం బాల కార్మికులను పనిలో పెట్టుకోవడం నేరమైనప్పటికీ, అధికారుల తనిఖీలు అరుదుగా మారాయి. తనిఖీలు జరిగినా కంటి తుడుపు చర్యలుగానే మిగిలిపోతున్నాయనే విమర్శలు వినిపిస్తున్నాయి. కార్మిక శాఖ, రెవెన్యూ శాఖ, జిల్లా యంత్రాంగం సమన్వయంతో కఠిన చర్యలు



తీసుకోకపోవడంతో ఇటుక బట్టీల యజమానుల దోపిడి యథావిధిగా కొనసాగుతోంది. పిల్లల భవిష్యత్తును కాపాడాల్సిన ప్రభుత్వ వ్యవస్థలు మౌనంగా ఉండటంతో, ఇటుక బట్టీలు "శ్రమ శిబిరాలుగా" మారుతున్నాయి. విద్య హక్కు, బాలల రక్షణ చట్టాలు అమలవుతున్నాయా అన్న ప్రశ్నలకు సమాధానం కనిపించడం లేదు. ఇటుక బట్టీల్లో పనిచేస్తున్న పిల్లలను గుర్తించి, వారిని పాఠశాలల్లో చేర్చడం, కుటుంబాలకు ప్రత్యామ్నాయ ఉపాధి కల్పించడం అత్యవసరంగా మారింది. ఇప్పటికైనా జిల్లా యంత్రాంగం స్పందించి, పెద్దపల్లి జిల్లాలోని ఇటుక బట్టీలపై సమగ్ర సర్వే నిర్వహించి, బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించేందుకు కఠిన చర్యలు చేపట్టాలని, కార్మికులకు చట్టబద్ధ హక్కులు కల్పించాలని సామాజిక కార్యకర్తలు, ప్రజాసంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. లేకపోతే ఇటుక బట్టీల్లో నలిగిపోతున్న బాల్యం రేపటి సమాజానికి మాయని మచ్చగా మిగిలిపోతుందని హెచ్చరిస్తున్నారు.

# మండల కేంద్రంలో ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ వేడుకలు

**కాల్వ శ్రీరాంపూర్ డిసెంబర్ 29 (ప్రజా జ్యోతి):** కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ వేడుకలను ఆ పార్టీ మండల అధ్యక్షుడు గాజనవేన సదయ్య ఆధ్వర్యంలో ఆదివారం రోజున ఘనంగా నిర్వహించారు. స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు ఎండి మునీర్.



యూత్ మండల అధ్యక్షుడు సోన్నాయి టె కం శివరామకృష్ణ వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ సర్పంచులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రాజన్న సిరిసిల్ల జిల్లాలో గెలుపొందిన ముదిరాజ్ సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డ్ సభ్యులు కు సన్మానం

**వేములవాడ డిసెంబర్,28: ప్రజాజ్యోతి:** వేములవాడ అర్బన్ మండలం అగ్రహారం గ్రామంలోని శ్రీ కన్వెన్షన్ హాల్ లోశ్రీ పెద్దమ్మతల్లి ముదిరాజ్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో స్థానిక సంస్థల్లో నూతనంగా ఎన్నికయిన ముదిరాజ్ సర్పంచ్,ఉపసర్పంచు,వార్డుసభ్యులుకుఆత్మీయసన్మానం. ముఖ్యఅతిథి హాజరైన రాష్ట్ర ప్రభుత్వవిప్ ఆది శ్రీనివాస్. నూతన పాలకవర్గలకు శుభాకాంక్షలు తెలిపారు. ఇట్టి కార్యక్రమం లో బి జె పి జిల్లా కార్యదర్శి రేగుల. మల్లికార్జున్, మాజీ జడ్. పి.టి. సి.కోడి. అంతయ్య.ప్రముఖ నాయవాది పిట్టల. భూమేష్,



తదితరులు పాలుగోన్నారు.

# బొప్పాపూర్ గొల్లపల్లిలో అయ్యప్ప పల్లకి సేవ శోభాయాత్ర

**ఎల్లారెడ్డిపేట డిసెంబర్ 28 (ప్రజా జ్యోతి ) :** ఎల్లారెడ్డిపేట మండలం లోని బొప్పాపూర్ గొల్లపల్లి లో ఆదివారం రోజు ఉదయం 6 గంటల నుంచి బొప్పాపూర్ లోని చెన్నకేశవ ఆలయం నుంచి గొల్లపల్లి వేణుగోపాలస్వామి గుడి పల్లకి సేవ శోభాయాత్రను అయ్యప్ప స్వాములు భజన కీర్తనలతో మంగళ హారతులతో అయ్యప్ప స్వాముల ఆటపాటలతో శోభాయాత్రను నిర్వహించారు. అనంతరము స్వామి వారు ఆభరణాల ప్రదర్శనను నిర్వహించి భక్తులకు ఆనందపరచిన



స్వాములు పూజ అనంత అన్న ఇతరులు చేశారు . ఈ కార్యక్రమంలో బొప్పాపూర్ గొల్లపల్లి అయ్యప్ప సేవా సమితి గురు స్వాములు భాస్కరా స్వామి ,చంద్రశేఖర స్వామి, శ్రీనివాస్ స్వామి, రాజు స్వామి, అనిల్ స్వామి, దేవరాజ్ స్వామి, చందు స్వామి ,వందమంది స్వాములు మహిళా మణులు పాల్గొన్నారు.

# నేను బిజెపిలో చేరలేదు మంత్రులను ఆత్మీయంగా కలిశాను

**- మోర్రాయిపల్లె గ్రామ సర్పంచ్**

**ముస్తాబాద్, డిసెంబర్ 27( ప్రజా జ్యోతి ):** ముస్తాబాద్ మండలం ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో భాగంగా మోర్రాయిపల్లె గ్రామ సర్పంచ్ గా గెలిచిన మెంగని శ్రీనివాస్ గ్రామ అభివృద్ధి కొరకు సంక్షేమ పథకాల కొరకు పలు పార్టీ నేతలను మర్యాదపూర్వకంగా కలవడం జరిగిందని తెలిపారు. నిన్న వచ్చిన వార్త ప్రచరితమైనది,నేను బిజెపిలో చేరలేదు,అది నిజం కాదు అని సర్పంచ్ తెలపడం జరిగింది ఇప్పటివరకు ఏ పార్టీలో లేను అని తెలిపారు..గ్రామ అభివృద్ధికి ప్రజలకు సేవ చేస్తానని తెలిపారు,



# ఉప సర్పంచుల ఫోరం ప్రధాన కార్యదర్శిగా తూము రాజు

**గంగాధర డిసెంబర్ 28:(ప్రజా జ్యోతి):** గంగాధర మండల ఉప సర్పంచుల ఫోరం ప్రధాన కార్యదర్శిగా మధురానగర్ గ్రామ ఉపసర్పంచ్ తూము రాజుకుమార్ ని వివిధ గ్రామాల ఉప సర్పంచులు ఆదివారం కమిటీనీ ఏర్పరుచుకొని ఏన్నుకున్నారు. ఈ సందర్భంగా తూము రాజుకుమార్ మాట్లాడుతూ...గ్రామ పంచాయతీల అభివృద్ధిలో ఉప సర్పంచ్ల పాత్ర కీలకమన్నారు. ఉప సర్పంచ్లు గ్రామ పంచాయతీ ల అభివృద్ధికి కష్టపడలని పిలుపునిచ్చారు. మండలంలోని ప్రతి గ్రామం...ప్రతి వార్డ్ అభివృద్దే ద్వేయంగా పని చేయాలనీ ఉప సర్పంచ్లను కోరారు.



# బార్ కౌన్సిల్ ఎన్నికలలో ఖని న్యాయవాది పోటీ

**నామినేషన్ దాఖలు చేసిన శైలజ**

**గోదావరిఖని , డిసెంబర్ 28(ప్రజా జ్యోతి):** బార్ కౌన్సిల్ ఆఫ్ తెలంగాణకు ఈ నెల 30న జరగనున్న ఎన్నికలలో గోదావరిఖని బార్ అసోసియేషన్ సభ్యురాలు చందాల శైలజ పోటీ చేయనున్నారు. ఆదివారం కౌన్సిల్ సభ్యులుగా శైలజ హైదరాబాద్ లో నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా శైలజ మాట్లాడుతూ 5సంవత్సరాలకు ఒకసారి జరిగే బార్ కౌన్సిల్ ఎన్నికలలో మొట్ట మొదట సారిగా మహిళలకు 30శాతం రిజర్వేషన్ వర్తింపచేయడం చాలా గర్వకారనమని,మొదటి ప్రాధాన్యత ఓటు వేసి తనను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని,ప్రతి సభ్యుడు తమ ఓటు హక్కును ఖచ్చితంగా వినియోగించుకోవాలని అభ్యర్థించారు. గోదావరిఖని బార్ అసోసియేషన్ అధ్యక్షులు తౌటం సతీష్,ఉపాధ్యక్షులు దేశెట్టి అంజయ్య,మాజీ ప్రధాన కార్యదర్శి జవాజి శ్రీనివాస్,గోషిక ప్రకాష్,రామటెంకి శ్రీనివాస్,ఎండి ఉమర్,గుర్రాల రాజేందర్,నూతి సురేష్,సుజాత రేష్మ,ఆసంపల్లి రవి,వరంగల్ బార్ అసోసియేషన్ సభ్యులు వేణుగోపాల్,మధుసూదన్ రెడ్డి,రంగారెడ్డి బార్ అసోసియేషన్ సభ్యులు చంద్రశేఖర్ ఆజాద్ శర్మ,ఎ ఐ ఎల్ యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పార్థసారధి తదితరులు మద్దతుగా నామినేషన్ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# వార్డ్ మెంబర్ల ఫోరం ఉపాధ్యక్షుడిగా గుడిసె తిరుపతి రాజ్



**గంగాధర డిసెంబర్ 28:(ప్రజా జ్యోతి):** గంగాధర మండల వార్డ్ మెంబర్ల ఫోరంను ఆదివారం మండలంలోని వార్డ్ సభ్యులు ఏర్పరుచుకున్నారు. ఈ ఫోరం అధ్యక్షుడిగా...మధుర నగర్ గ్రామానికి చెందిన వార్డ్ మెంబర్ మేడి సుమన్ గౌడ్ ను ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడిగా చర్లపల్లి (ఆర్) గ్రామానికి చెందిన వార్డ్ మెంబర్ గుడిసె తిరుపతి రాజ్ ను ఉపాధ్యక్షుడిగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా గుడిసె తిరుపతి రాజ్ మాట్లాడుతూ...తన పై నమ్మకంతో ఉపాధ్యక్షుడిగా ఎన్నుకున్నందుకు..నమ్మకం నిలెబెట్టుకొని...వార్డ్ మెంబర్ల కు అన్ని విధాల తోడుగా ఉంటానని హామీ ఇచ్చారు. మండలంలోని వార్డులను అభివృద్ధి పథంలో నడిపించాలని వార్డ్ మెంబర్లకు పిలుపునిచ్చారు.

# చీర్లవంచ మున్నూరు కాపు సంఘం వారి ఆధ్వర్యంలో సర్పంచ్, వార్డ్ సభ్యులు కు సన్మానం

**వేములవాడ డిసెంబర్, 28: ప్రజాజ్యోతి.** ఆదివారం రోజున చీర్లవంచ మున్నూరు కాపు సంఘంవారి అధ్వర్యం లో సర్పంచ్ కొలుగూరి కిరణ్మయి మధు వార్డ్ మెంబెర్ లు బొడ్డు దేవమ్మ,అంజయ్య, కొలుగూరి మహేష్,కొలుగూరి మధు సంఘం అధ్యక్షులు బోనాల రమేష్ ప్రధాన కార్యదర్శి బండి శేఖర్ సంగ సభ్యులు సన్మానం చేశారు ఇట్టి కార్యక్రమం లో వేములవాడ నియోజకవర్గం పటేల్ సంఘము ప్రధాన కార్యదర్శి బండి. అంజయ్య, చీర్ల వంచ మున్నూరు కాపు నాయకులు, తదితరులు పాలుగోన్నారు.



# కోరుట్ల మండల సర్పంచుల ఫోరం అధ్యక్షునిగా దోడ రంజిత్ రెడ్డి ఏకగ్రీవం

**కోరుట్ల రూరల్ , డిసెంబర్ 28 ప్రజాజ్యోతి ప్రతినిధి:** కోరుట్ల మండలం లోని నూతనంగా ఎన్నికైన గ్రామాల సర్పంచ్ లు ప్రత్యేకంగా సమావేశం ఏర్పాటు చేసుకొని కోరుట్ల మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు గా ధర్మారం గ్రామ సర్పంచ్ దొడ రంజిత్ రెడ్డి ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఉపాధ్యక్షులు గా వెంకటపూర్ గ్రామ సర్పంచ్ ద్యాగ గంగాధర్ ని ఎన్నుకోవడం జరిగింది..ఈ సందర్బంగా దొడ రంజిత్ రెడ్డి మాట్లాడుతూ నా ఎన్నిక కు సహకరించిన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జువ్వాడి నర్సింగ్ రావు కి , కోరుట్ల మార్కెట్ కమిటీ అధ్యక్షులు పన్నాల అంజిరెడ్డి మరియు వివిధ గ్రామాల సర్పంచ్ లకు కృతజ్ఞతలు తెలిపారు. అదే విధంగా మండల లోని అన్ని గ్రామాల సర్పంచుల అందరి



సహకారం తో గ్రామాల అభివృద్ధి చేద్దామని పిలుపునిచ్చారు.. ఈ సమావేశంలో ధర్మారం గ్రామ సర్పంచ్ దోడ రంజిత్ రెడ్డి,వెంకటాపూర్ గ్రామ సర్పంచ్ ద్యాగ గంగాధర్, అయిలాపూర్ గ్రామ సర్పంచ్ ధ్యావనపెల్లి రామకృష్ణ, చిన్నమెట్టుపల్లి గ్రామ సర్పంచ్ మహమ్మద్ రహీం, కల్లూరు గ్రామ సర్పంచ్ చిట్నేని లత రమేష్, మోహనరావుపేట్ గ్రామ సర్పంచ్ సరికెళ్ళ లతికా నరేష్, తిమ్మాయిపల్లె గ్రామ సర్పంచ్ పల్లెపు సుమలత అశోక్ ,గుమ్మాపూర్ గ్రామ సర్పంచ్ రొట్ల శ్రవంతి శ్రీకాంత్,జోగిన్ పెల్లి గ్రామ సర్పంచ్ బద్దం తిరుపతి రెడ్డి, పైడిమడుగు గ్రామ సర్పంచ్ బడుగు భూమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల ప్రెస్ క్లబ్ ఎన్నికల్లో అధ్యక్షుడిగా రాజేందర్ రెడ్డి ఘన విజయం



**జగిత్యాల టౌన్, డిసెంబర్ 28,ప్రజాజ్యోతి:** టీయూడబ్ల్యూజే (ఐజేయు) అనుబంధ జగిత్యాల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా ఎల్లాల రాజేందర్ రెడ్డి ఘన విజయం సాధించినట్లు ఐజేయు జిల్లా ప్రధాన కార్యదర్శి, ఎన్నికల అధికారి బెజ్జంకి సంపూర్ణ చారి తెలిపారు.ఆదివారం స్థానిక దేవిశ్రీ గార్డెన్లో నిర్వహించిన ప్రెస్ క్లబ్ ఎన్నికల్లో రాజేందర్రెడ్డి తన సమీప ప్రత్యర్థి బైరిరాజేష్ గౌడ్ పై 24 ఓట్ల మెజారిటీతో గెలుపొందాడని తెలిపారు. అదేవిధంగా ప్రధాన కార్యదర్శిగా కందుకూరి శశిధర్ తన సమీప ప్రత్యర్థి పన్నాల లక్ష్మారెడ్డి పై 14 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారని తెలిపారు. ఉపాధ్యక్షులుగా ముసిపట్ల దేవేందర్, బద్దెనపల్లి మల్లేశం, శనిగరపు శ్రీనివాస్ విజయం సాధించగా కోశాధికారిగా బోయినపల్లి శ్రీధర్ రావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారన్నారు. ఆర్గనైజింగ్ కార్యదర్శిగా కడార్ల రంజిత్, సంయుక్త కార్యదర్శులుగా బద్దం నారాయణరెడ్డి, గంటే మహేష్ లు విజయం సాధించారు. కార్యవర్గ సభ్యులుగా నీరటి గంగాధర్, కల్లెడ గంగాధర్ (హరీష్) ఎల్ల క్రాంతి కుమార్, సామ మహేష్, వాసం రఘు,ఎండి సాబిర్, కట్కూరి సంతోష్, దిండిగల శ్రీనివాస్ విజయం సాధించారు. కేయూడబ్ల్యూజే ఐజేయు జిల్లా అధ్యక్షుడు చీటి శ్రీనివాసరావు పర్యవేక్షణలో నిర్వహించిన ఎన్నికల్లో ఎన్నికల అధికారులుగా జిల్లా ప్రధాన కార్యదర్శి బెజ్జంకి సంపూర్ణ చారి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రాగుల గోపాల చారి,జిల్లా కోశాధికారి సిరిసిల్ల వేణుగోపాల్ జిల్లా ఉపాధ్యక్షులు గడ్డల హరికృష్ణ వ్యవహరించారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు సహకరించిన ప్రెస్ క్లబ్ సభ్యులకు ఎన్నికల నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు చీటి శ్రీనివాసరావు మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన ప్రెస్ క్లబ్ కార్యవర్గం ఐక్యంగా ఉండి జర్నలిస్టుల సంక్షేమ కోసం కృషి చేయాలని కోరారు.

# గ్రామ సమస్యలను పరిష్కరిస్తా

**- సర్పంచ్ సుంకరి మహేష్**



**రామగిరి, డిసెంబర్ 28 (ప్రజాజ్యోతి) :** పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం ముస్త్యాల గ్రామంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ సుంకరి మహేష్, ఉప సర్పంచ్ బాసినేని వినోద సత్యనారాయణలకు వారి మిత్రమండలి ఆధ్వర్యంలో ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించి శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ సుంకరి మహేష్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి గెలిపించిన గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, ముస్త్యాల గ్రామ అభివృద్ధికి ప్రజలతో మమేకమై పని చేస్తానని, గ్రామంలో ఏ సమస్య వచ్చినా పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్నింటిని తప్పకుండా నెరవేరుస్తానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో షేక్ జమీల్ హుస్సేన్, కొంద్ర అంజయ్య, కాపురబోయిన సతీష్, షేక్ గౌస్ పాషా, షేక్ యాకుబ్, షేక్ ఇంతియాజ్, షేక్ తాజుద్దీన్ బాబా, గ్రామ బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు పుట్ట రాజయ్య, బేరపున్నం చందర్, సుందిల్ల రాజు, బొడ్డుపెల్లి రవి, సిద్ద శేఖర్, సుందిల్ల సతీష్‌తో పాటు పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భవ దినోత్సవ వేడుకలు

**మానకొండూర్ డిసెంబర్ 28 (ప్రజా జ్యోతి) :** మానకొండూర్ మండల కేంద్రంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నందగిరి రవీంద్ర చారి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు నందగిరి రవీంద్రా చారి, డిసిసి ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి సంపత్ గౌడ్, ఏఎంసీ వైస్ చైర్మన్ రామిడి తిరుమల్ రెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ రేమిడి శ్రీనివాస్ రెడ్డి, నాయకులు మడుపు ప్రేమ్ కుమార్, ఎండి.ఇర్ఫాన్, కోంద్ర సురేష్, ముక్కెర సతీష్, కనకం రాజేశం, ఎండి తాజుద్దీన్, కుంభం చిరంజీవి, బండెల మహేందర్, మాతంగి సహదేవ్, రామగిరి సంతోష్, ఆరెల్లి సాయి ,ఎండి ఆజారుద్దీన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ఆర్.ఎం.పి డాక్టర్ల అసోసియేషన్ నూతన సర్పంచ్ల కు సన్మానం

**సంఘ అధ్యక్షుడు పాతూరు ప్రవీణ్ రెడ్డి**

**ఎల్లారెడ్డిపేట డిసెంబర్ 28( ప్రజా జ్యోతి):** ఎల్లారెడ్డిపేట మండలంలోని ఆర్ఎంపి పిఎంపి అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం రోజు నూతనంగా ఎన్నికైన సర్పంచులు కొండ రమేష్ గౌడ్ అందే సుభాష్ ,ఇల్లెందుల గీతాంజలి శ్రీనివాస్ రెడ్డి తో సహా 13 మందికి సన్మానం నిర్వహించారు అనంతరం శాలువా కప్పి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ప్రవీణ్ రెడ్డి ఆర్.ఎం.పి డాక్టర్లు అనిల్ సురేష్, మధికర్ రెడ్డి ,మల్లేశం, రమేష్ పాల్గొన్నారు.



# మరిమడ్ల లో చిరుత సంచారం గొర్ల మందపై దాడి

## భయాందోళనలో గ్రామస్తులు రైతులు

**కోనరావుపేట: డిసెంబర్.28(ప్రజా జ్యోతి):** గత రెండు రోజులుగా చిరుత సంచారంతో మండలంలో కలకలం రేపుతోంది. కోనరావుపేట మండలం వట్టిమల్ల గొల్లపల్లిలో చిరుత సంచారం మరువక ముందే మరిమడ్ల అటవీ శివారులోని సింజాల్ అటవీ ప్రాంతంలో గొర్ల మందపై దాడి చేసి ఓ గొర్రెను ఎత్తుకెళ్లింది. గ్రామానికి చెందిన గొర్ల కాపరులు రోజు మాదిరిగానే తమ గొర్లను మేత కోసం అడవికి తోలుకెల్లారు. ఈ క్రమంలో శనివారం సాయంత్రం తొట్ల పరుశరాములు గొర్ల మందపై చిరుత దాడి చేయడంతో కాపర్లు కేకలు వేయడంతో గొర్రెను విడిచిపెట్టి పారిపోయింది. అటుగా వెళ్లి మరో మందపై దాడి చేసి ముచ్చర్ల మహేందర్ అనే కాపరి కి చెందిన గొర్రెను



ఎత్తుకెళ్లింది. అయితే చిరుత దాడితో గ్రామస్తులు రైతులు పశువుల కాపరులు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. విషయం తెలుసుకున్న ఎఫ్ఎస్ఓ ఆయుబ్ చిరుత దాడిలో గాయపడ్డ గొర్రెను పరిశీలించారు. అనంతరం అటవీ శివారు ప్రాంతంలో పరిశీలించారు. చిరుత దాడి జరిగినట్లు గుర్తించామన్నారు. రైతులు, పశువుల కాపర్లు అటవీ శివారు ప్రాంతాల్లోకి వెళ్లేటప్పుడు ఒంటరిగా వెళ్లవద్దని సూచించారు. అటవీ శివారు ప్రాంతానికి ఉండడంతో వన్య ప్రాణులు గ్రామ శివారులోకి వస్తున్నాయన్నారు. గ్రామస్తులు పశువుల కాపరులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

# కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**చిరుమామిడి:28, (ప్రజా జ్యోతి):** ఈరోజు చిగురుమమిడి మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ %ఢ% హుస్నాబాద్ ఏఎంసీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ 141 వ ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది తదుపరి ఉపది హామీ పథకం లో మహాత్మా గాంధీజీ గారి పేరు తీసివేయడం పై కేంద్ర ప్రభుత్వం బీజేపీ తీసుకునే నిర్ణయాల పై నిరసన కార్యక్రమంఈ కార్యక్రమంలో జడ్పీ ఫ్లో లీడర్ గికురూ రవీందర్ , డిసిసి జనరల్ సెక్రెటరీ చిట్టిమల్ల రవీందర్ డిసిసి అధికార ప్రతినిధి ఐ రెడ్డి సత్యనారాయణ, మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి షాబుద్దీన్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బోడిగే పర్వారములు ,ఎండి కుత్బొద్దిన్



, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు బోయిన వేణుగోపాల్ అభిమానులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**కోనరావుపేట: డిసెంబర్.28(ప్రజా జ్యోతి) :** కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు కోనరావుపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఫిరోజ్ పాషా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ కార్యాలయంలో పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పాషా మాట్లాడుతూ.... దేశ చరిత్రలో ప్రజాస్వామ్యానికి పునాదులు వేసిన పార్టీ కాంగ్రెస్ అని,దేశాన్ని ఐక్యంగా నిలబెట్టిన ఏకైక పార్టీ కాంగ్రెస్ అని అన్నారు. దేశ స్వాతంత్ర్యం నుంచి నేటి వరకు ప్రజాస్వామ్యాన్ని పటిష్టం చేయడంలో కాంగ్రెస్ పార్టీ కీలక పాత్ర పోషించిందని గుర్తు చేశారు. పేదల,రైతుల , కూలీలు అణగారిన వర్గాల సంక్షేమం కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.

**గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరు మార్పుపై నిరసన:**కేంద్ర ప్రభుత్వం గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరు మార్పుపై కోనరావుపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. మహాత్మ గాంధీకీ పూల మాలలు వేసి నిరసన తెలిపారు. మహాత్మా గాంధీ పేరు మీద ఉన్న సంక్షేమ పథకాన్ని మార్చడం మహాత్మా గాంధీని అవమానించడమేనని అన్నారు. బిజెపి ప్రభుత్వం గాంధీని అవమానించి గాడ్సేను ఆరాధిస్తుందని అన్నారు. బిజెపి ప్రభుత్వం పథకం పేరు మార్పుపై కాకుండా పని దినాలను పెంచే విధంగా, వేతనాలను



సకాలంలో చెల్లించే విషయంపై దృష్టి పెట్టాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడు ప్రజల పక్షాన ప్రజల హక్కుల కోసం పోరాడుతుందన్నారు సామాజిక న్యాయం సమానత్వం ప్రజాస్వామ్య విలువలను కాపాడేందుకు కాంగ్రెస్ పార్టీ అంకితభవంతో పనిచేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు చేపూరి గంగాధర్, గుప్తా సర్పంచ్ మస్కూరి కాశీరాం, ఉప సర్పంచ్ మానుక సత్యం మాజీ జెడ్పిటిసి లు బండ నరసయ్య యాదవ్, గొట్టే రుక్మిణి, అంబటి శేఖర్, చారి,రమేష్ రెడ్డి, బొర్ర రవీందర్,కుమ్మరి దేవదాస్,అజీమ్ ,భగవంతరెడ్డి నారాయణ వెంకటేశం కార్తీక్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో దుమల లో ఉచిత వైద్య శిబిరం

**ఎల్లారెడ్డిపేట డిసెంబర్ 28( ప్రజాజ్యోతి ):** ఎల్లారెడ్డిపేట మండలంలోని దుమల గ్రామాని కి ఆదివారం లైన్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో ఉచిత శిబిరం లో బీపీ షుగర్ వైద్య పరీక్షలు నిర్వహించారు .గ్రామంలో 68 మంది స్థానికులకు పరీక్షలు నిర్వహించిన అనంతరం వీరిలో 16 మందికి షుగరు వ్యాధి నిర్ధారణ చేయడం జరిగింది వారిని గవర్నమెంట్ హాస్పిటల్ కు రెఫెరల్




చేసినట్టు లైన్స్ క్లబ్ ప్రెసిడెంట్ కొలనూరి శంకర్ డిస్టిక్ చైర్పర్సన్ పయ్యావుల రామచంద్రం ,రావుల ముత్యంరెడ్డి ,లైన్స్ క్లబ్ బాధ్యతలు మహదేవ్ మల్లారెడ్డి ,సర్పంచి శరవిందు, ఉప సర్పంచ్ గుర్ర విశాల్, మొదలవారు లైన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# నేడు టెన్త్ క్లాస్ పిల్లలకు సైకిళ్ల పంపిణీ

**కొనరావుపేట: డిసెంబర్.28(ప్రజా జ్యోతి):** కోనరావుపేట మండలం లోని పలు గ్రామాల్లో కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ బర్త్డే కానుకగా 10 వ తరగతి విద్యార్థులకు నేడు సైకిళ్లు పంపిణీ చేస్తున్నట్లు భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు ధర్మారం సర్పంచ్ మిర్యాలకర్ బాలాజీ తెలిపారు ఈ పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి డాక్టరు చెన్నమనేని వికాస్ రావు హాజరవుతారని అన్నారు.




# సేవే లక్ష్యంగా ముందుకు ప్రజల కోసమే రాజకీయ ప్రస్థానం

## - దేవి లక్ష్మీ నరసయ్య

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజా జ్యోతి), డిసెంబర్ 28:** సేవ, నిజాయితీ, నిబద్ధత%ొ% ఈ మూడు విలువలు కలిసినప్పుడే ఒక నిజమైన ప్రజాసేవకుడి వ్యక్తిత్వం రూపుదిద్దుకుంటుంది. అలాంటి వ్యక్తిత్వమే దేవి లక్ష్మీ నరసయ్యది. ప్రజల కష్టాలను తనవిగా భావిస్తూ, సేవనే జీవిత లక్ష్యంగా మలుచుకున్న ఆయన, నవంబర్ 22న కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి కన్నాల గ్రామ సర్పంచి అభ్యర్థిగా తనను ప్రకటించాలని వినతిపత్రం సమర్పించిన సందర్భంగా తన సేవా ప్రయాణాన్ని ప్రజల ముందుంచారు. 22 సంవత్సరాల సుదీర్ఘ సేవా జీవితంలో అనేక బెస్ట్ పోలీస్ అవార్డులు,జూనియర్ ఛాంబర్ ఇంటర్నేషనల్ %-% ఇండియా స్థాయి టాప్ లీడర్షిప్ అవార్డులు, పలువురు స్వచ్ఛంద సంస్థల నుంచి ప్రశంసలు అందుకున్న వ్యక్తి దేవి లక్ష్మీ నరసయ్య. అయితే అవార్డులకన్నా ప్రజల విశ్వాసమే తన నిజమైన సంపద అని ఆయన భావిస్తారు. కన్నాల గ్రామంలో ఎంపిటిసిగా ఐదేళ్ల పాటు నిజాయితీగా పనిచేసిన అనుభవంతో, గ్రామ సమస్యలను నేరుగా చూసి పరిష్కరించేందుకు నిరంతరం కృషి చేసిన సేవా చరిత్ర ఆయనది. “సొంత లాభాన్ని కొంత మానుకొని గ్రామానికి గట్టి మేలు తలపెట్టాలి” అన్న పెద్దల మాటను జీవిత సిద్ధాంతంగా తీసుకుని ముందుకు సాగుతున్నానని ఆయన చెబుతారు. ఎవరైనా కష్టాల్లో ఉంటే మాట సాయం, వీలైతే ఆర్థిక సాయం అందించేందుకు ఎప్పుడూ ముందుంటానని ఆయన స్పష్టం చేస్తున్నారు. గత 30 సంవత్సరాలుగా రక్తదాన ఉద్యమంలో చురుకుగా పాల్గొని ఇప్పటివరకు 73 సార్లు రక్తదానం చేసిన సేవా మనసు ఆయనది. ఇప్పటికీ యువతను ప్రోత్సహిస్తూ రక్తదాన శిబిరాల నిర్వహణలో కీలక పాత్ర పోషిస్తున్నారు. విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు పెంపొందించాలనే లక్ష్యంతో, స్వంత ఖర్చులతో పుస్తకాలు, బహుమతులు పంపిణీ చేస్తూ వారిని ప్రోత్సహిస్తున్నారు. కరోనా వంటి విపత్కర పరిస్థితుల్లో వెనుకడుగు వేయకుండా, పేషెంట్ల వద్దకు వెళ్లి ధైర్యం చెప్పి, అవసరమైన ఆహారం, పోషకాహారం అందించి సేవలు అందించారు..“నాయకుడిగా కన్నా సేవకుడిగా ఉండటమే నాకు ఇష్టం. పెద్ద పదవులు కాదు ప్రజల ప్రేమ, నమ్మకమే నా అసలైన ఆస్తి” అని చెప్పే దేవి లక్ష్మీ నరసయ్య, తన రాజకీయ ప్రస్థానాన్ని కూడా పూర్తిగా ప్రజాసేవ కోణంలోనే కొనసాగించాలని సంకల్పించారు. సామాన్య కార్యకర్తగానే ఉండి గ్రామాభివృద్ధికి తన వంతు పాత్ర పోషించడమే తన లక్ష్యమని వెల్లడించారు..తన సేవలను గుర్తించి పార్టీ తనకు రాబోవు జడ్పిటిసి ఎన్నికల్లో జడ్పిటిసి అభ్యర్థిగా అవకాశం కల్పిస్తే, మరింత విస్తృతంగా సేవా కార్యక్రమాలు చేపట్టి, ప్రజలకు మరింత చేరువయ్యేలా పనిచేస్తానని ఆయన స్పష్టం చేశారు. గ్రామ స్థాయి నుంచి ప్రజాప్రతినిధిగా ఎదుగుతూ, సేవనే రాజకీయం చేసిన వ్యక్తిగా దేవి లక్ష్మీ నరసయ్య పేరు కన్నాల గ్రామంలోనే కాకుండా పరిసర ప్రాంతాల్లోనూ చర్చనీయాంశంగా మారుతోంది.





## విలాసాగర్ లో ప్రారంభమైన వారసంత

**-గ్రామస్తుల సౌకర్యం కోసమే ఏర్పాటు**

**-గ్రామ సర్పంచ్ గరిగంటి శ్రీధర్**



**జమ్మికుంట, డిసెంబర్ 28 (ప్రజాజ్యోతి) :** జమ్మికుంట మండలంలోని విలాసాగర్ గ్రామంలో వారసంత ఏర్పాటు చేసినట్లు సర్పంచ్ గరిగంటి శ్రీధర్ తెలిపారు. గ్రామ ప్రజల సౌకర్యార్థం కోసం ప్రతి ఆదివారం సాయంత్రం నాలుగు గంటల నుండి రాత్రి 9 గంటల వరకు వారసంత నిర్వహించ బడుతుందని ఆయన తెలిపారు. గ్రామంలోని నడి బొడ్డు లో గల దొరవారి గడ్డమీద వారసంత ఏర్పాటు చేయడం జరిగిందని ఇంటికి కావాల్సిన అన్ని రకాలనాణ్యమైనసరుకులువ్యాపారులుతీసుకొచ్చిక్రయవిక్రయాలుచేస్తార ని గ్రామస్తులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని శ్రీధర్ సూచించారు. ఇలా వారసంతా ఏర్పాటు చేయడం వల్ల స్థానికులకు ఇబ్బంది లేకుండా నాణ్యమైన కూరగాయలు అందుబాటులో ఉంటాయని అవకాశాన్ని గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## చైనా మంజా విక్రయిస్తే కఠిన చర్యలు రూరల్ పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్

**ఎడవెల్లి శ్రీనివాస్ రెడ్డి**

**రఘునాథపల్లి, డిసెంబర్ 28( ప్రజాజ్యోతి) :** చైనా మంజా విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జనగామ రూరల్ పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎడవెల్లి శ్రీనివాస్ రెడ్డి.సబ్ ఇన్స్పెక్టర్ దూదిమెట్ల నరేష్ యాదవ్ అన్నారు.ఆదివారం వారు మాట్లాడుతూ. దుకాణదారులు ఎవరు నిషేధిత చైనా మంజాను విక్రయించకూడదని వారు హెచ్చరించారు. నిబంధనలు అధిక్ర మించి విక్రయాలు జరుపుతే వారిపై చట్టరీత్య కఠిన చర్యలు తీసుకోవడంతోపాటు లైసెన్సులను రద్దు చేస్తామని అన్నారు. చైనా మంజా వలన ద్విచక్ర వాహనదారులు పాదాచారుల మెడలు మొఖము కోసుకోపోయి ప్రాణ ప్రయం సంభవిస్తాదని ఆకాశంలో ఎగిరే పక్షులు దారంలో చిక్కుకొని తీవ్రంగా గాయపడడం మరణించడం జరుగుతుందని అన్నారు. పిల్లల తల్లిదండ్రులు పలు జాగ్రత్తలు తీసుకొని పిల్లలకు తగు సూచనలు చేయాలని వారు సూచించారు.

## కాంగ్రెస్ పార్టీకి భారీఎదురుదెబ్బ

**కాంగ్రెస్ యువజన నాయకుడు బి.ఆర్ఎస్ లో చేరిక**



**రాయపర్తి డిసెంబర్ 28 ప్రజాజ్యోతి:**వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రానికి చెందిన యువజన కాంగ్రెస్ నాయకుడు చందు శేఖర్ ఆదివారం మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సమక్షంలో బీ ఆర్ఎస్లో చేరారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూరాయపర్తి యువజన నాయకుడు చందు శేఖర్, ఆదివారం హైదరాబాద్ నంది హిల్స్‌లో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, మాజీమంత్రిఎర్రబెల్లి దయాకర్ రావు సమక్షంలో కండువా ధరించి బీఆర్ఎస్‌లో చేరారు. మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూయువ నాయకులు ముందుకు రావడంతో పార్టీకి బలము రాయపర్తిలో బీఆర్ఎస్ మరింత బలపడుతుంది అన్నారు. ఈ సందర్భంగా చందు శేఖర్ మాట్లాడుతూరాయపర్తి ప్రజల అభివృద్ధి కోసం బీఆర్ఎస్ వేదిక మరింత ప్రభావవంతమని భావించి ఈ నిర?యం తీసుకున్నాను అని తెలిపారు.

## మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు



**జమ్మికుంట, డిసెంబర్28( ప్రజాజ్యోతి ):** జమ్మికుంట మండలం మడిపల్లి గ్రామానికి చెందిన గంగారపు శారద గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ శనివారం మ ృతి చెందగా బాధిత కుటుంబాన్ని మడిపల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఉప్పుల సాంబశివరెడ్డి ఆదివారం పరామర్శించి శారద మ ృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అనంతరం మ ృతి గల కారణాలను ఆమె భర్త సదానందం ను అడిగి తెలుసుకున్నారు.. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మడిపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు ఉప్పుల సాంబశివరెడ్డి మాట్లాడుతూ గంగారపు శారద మ ృతి చెందడం ఆ కుటుంబానికి తీరని లోటని భగవంతుని ఆశీస్సులు ఆ కుటుంబానికి ఎల్లవేళలా ఉండాలని కోరారు.. ఆయన వెంట జమ్మికుంట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంబాల రాజు, గంగారపు రఘుబాబు, గంగారపు రాహుల్, సదరపు శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## మేడారం ఆలయానికి భారీగా తరలివచ్చిన భక్తులు

**- కట్టుదిట్టమైన భద్రతతో భక్తులకు సాఫీగా దర్శనం- 200 మంది పోలీస్ సిబ్బందితో బందోబస్త్**

**- ఒక వైపు ఆలయ నిర్మాణ పనులు మరో వైపు భక్తుల దర్శనం**

**- పక్కా ప్రణాళికతో ట్రాఫిక్ క్లియరెన్స్,క్రౌడ్ నిర్వహణ**



**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):** ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారం సమ్మక్క-సారలమ్మ జాతరకు నెల రోజుల ముందే ఆదివారం భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చారు.భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ములుగు జిల్లా ఎస్పీ సుధీర్ రామ్ నాథ్ కేకాన్ ఆధ్వర్యంలో కట్టుదిట్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.సుమారు 200 మంది పోలీస్ సిబ్బందితో భద్రతా ఏర్పాట్లు చేపట్టగా,అదనపు ఎస్పీ (ఓఎస్డీ)శివమ్ ఉపాధ్యాయ, అదనపు ఎస్పీ సదానందం,ఏఎస్పీ మనన్ బట్,ములుగు డిఎస్పీ రవీందర్,జిల్లాలోని ఉన్న సిఐలు, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్లు,ఎస్సైలు బందోబస్తులో పాల్గొన్నారు. ప్రస్తుతం ఆలయ పునరుద్ధరణ నిర్మాణపనులు కొనసాగుతూ ఉన్నప్పటికీ,ముందస్తు ప్రణాళికతో పోలీసులు సమర్థవంతంగా జనసందోహాన్ని నియంత్రించారు. ప్రత్యేకంగా రూపొందించిన ట్రాఫిక్ నిర్వహణ ప్రణాళిక ద్వారా ఆలయం పరిసర ప్రాంతాల్లో ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా ఎన్పీ చర్యలు తీనుకున్నారు. భక్తులకు సాఫీగా,శాంతియుతంగా దర్శనం కల్పించడంలో పోలీసులు పూర్తిస్థాయిలో బందోబస్త్ నిర్వహించారు.



## జాతీయ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేస్తే సహించం

**నిరసన కార్యక్రమంలో కాంగ్రెస్ నేతల హెచ్చరిక**



**వర్ధన్నపేట డిసెంబర్ 28 ప్రజా జ్యోతి :** మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసే ప్రయత్నాలను కాంగ్రెస్ పార్టీ సహించబోదని వర్ధన్నపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైస సురేష్ కుమార్ స్పష్టం చేశారు. మహాత్మా గాంధీ పేరును పథకం నుంచి తొలగించాలనే కుట్రలను తిప్పికొడతామని వర్ధన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎద్దు సత్యనారాయణ అన్నారు. స్వాతంత్ర పోరాట యోధుడు మహాత్మా గాంధీ పేరును తొలగించడం అన్యాయమని ఎస్సీ సెల్ వరంగల్ జిల్లా అధ్యక్షులు తుళ్ళ రవి పేర్కొన్నారు.గ్రామీణ ప్రజలకు ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని తీసుకొచ్చిందని వర్ధన్నపేట మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మరుపట్ల అరుణ తెలిపారు. ఈ పథకాన్ని నిర్వీర్యం చేస్తే ప్రజలను ఏకం చేసి ఉద్యమిస్తామని జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు పోశాల వెంకన్న గౌడ్ హెచ్చరించారు.కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా వర్ధన్నపేట పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద ఎమ్మెల్యే కే.ఆర్. నాగరాజు ఆదేశానుసారంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ, గాంధీ కుటుంబీకులపై నరేంద్ర మోడీ ప్రభుత్వం చేస్తున్న కుట్రలను ప్రజలు గమనిస్తున్నారని, రానున్న ఎన్నికల్లో బీజేపీ ప్రభుత్వానికి ప్రజలే తగిన బుద్ధి చెబుతారని అన్నారు. బీజేపీ ప్రభుత్వం ఓటు చోరీతో గెలిచిందని ఆరోపిస్తూ, రాబోయే రోజుల్లో కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఎంక్వైరీ చేపట్టి చర్యలు తీసుకుంటామని తెలిపారు.జాతీయ ఉపాధి హామీ పథకం పేద ప్రజల పథకమని, దీనిని ప్రజలు కాపాడుకుంటారని, బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్ సంస్థల అభివ ృద్ధికే ప్రాధాన్యం ఇస్తోందని విమర్శించారు. ప్రజల అభివ ృద్ధి కంటే కార్పొరేట్ అభివ ృద్ధినే లక్ష్యంగా పెట్టుకుందని ఎద్దేవా చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు మరుపట్ల సాయి, అంబేద్కర్ నగర్ సర్పంచ్ చిటూరి రాజు, మాజీ కౌన్సిలర్లు మంచాల రామక ృష?, సమ్మెట సుధీర్, తుమ్మల రవీందర్, తీగల సునీత గౌడ్, లింగం రజిత రెడ్డి, పాక సుజాత, సాంట్ ఎర్ర శ్రీకాంత్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు సమ్మయ్య, రాఖీ ముదిరాజ్, బిర్రు సురేందర్, చిలుముల భాస్కర్, తుమ్మల కుమారస్వామి,చేరాలు నందిపాక భాస్కర్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.